APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com



## దొనకొండ కారిడార్ కలేనా?

2లో



## విలేకరులు కావలెను!

ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ నిజాలను నిర్భయంగా చెబుతున్న 'నీలగిరివార్త' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో విలేకరులు కావలెను. ఆసక్తి ఉన్న వారు 770940 09973 నంబర్‌లో సంప్రదించగలరు.

- నీలగిరివార్త న్యూస్ నెట్‌వర్క్

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | ఆదివారం | 15-12-2024 | సంపుటి : 15 | సంచిక : 157 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



## ప్రభుత్వాలను ఎన్నో చూశా!

- నా ఇంటికే టెండర్ వేస్తారా?
- మాజీ మంత్రి జానారెడ్డి నిర్వేదం
- తన ఇంటికి మార్కింగ్‌పై ఆగ్రహం
- ముఖ్యమంత్రితో మాట్లాడతా!
- నా ఇంటి స్థలం ఇచ్చే ప్రసక్తే లేదు
- అధికారులపై జానారెడ్డి గుస్సా

**చెన్నూరి అన్వేషి, బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :** రోడ్డు విస్తరణ పనుల కోసం హైదరాబాద్‌లో మాజీ మంత్రి జానారెడ్డి ఇంటికి ట్రాఫిక్ అధికారులు మార్క్ పెట్టారు. దీంతో నాఇంటికే మార్కిం గ్ వేస్తారా? స్థలం ఇచ్చేదే లేదని జానారెడ్డి అన్నారు. నా ఇంటికే టెండర్ వేస్తారా? ముఖ్యమంత్రితో మాట్లాడతా! ఎన్నో ప్రభుత్వాలను చూశా! నా ఇంటి స్థలం ఇచ్చే ప్రసక్తే లేదు అంటూ తన ఇంటి వద్ద మార్కింగ్ చేసేందుకు వెళ్లిన అధికారులపై జానారెడ్డి మండిపడ్డారు ఆయనతోపాటు నటుడు, ఏపీకి చెందిన టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కూడా తీవ్ర అసంతృప్తితో ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది. హైదరాబాద్‌లోని కేబీఆర్ పార్క్ చుట్టూ ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు ఫ్లై ఓవర్లు, అండర్ పాసులు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో

మిగతా 2వ పేజీలో...

## గంటకు రూ.10లక్షలు?

- అల్లు అర్జున్ కేసులో వాదనలకు ఫీజు!
- లాయర్ నిరంజన్‌రెడ్డికి లక్ష్మీ కటాక్షం
- కోర్టులో న్యాయవాది వాదనల వీడియో వైరల్
- నిరంజన్‌రెడ్డి లాజిక్కులకు పుష్ప ఫ్యాన్స్ ఫిదా
- మధ్యంతర బెయిల్ కోసమే ఆ రుసుము!
- ఈ కేసులో మరిన్ని వాదనలు ఉండే అవకాశం
- ఈ లెక్కన బన్నీకి ఎన్ని లక్షలు వదిలించుకోవాలో?
- మీడియాలో ఎవరెప్పుడు ఎందుకు ఫేమస్ అవుతారో?




**చెన్నూరి అన్వేషి, బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :** సోషల్ మీడియాలో ఎవరు ఎప్పుడు ఎందుకు ఫేమస్ అవుతారో? అనేది ఎవరం చెప్పలేం?ముఖ్యంగా దేశం మెుత్తం సెన్సేషన్ సృష్టించిన విషయం ఏదైనా జరిగితే? అందుకు సంబంధించిన ప్రతి ఒక్కరు వైరల్ గా మారిపోతారు. ఒక సినిమా భారీ విజయం అందుకుంది

మిగతా 2వ పేజీలో...

## ఎన్నపల్లిలో కామన్ డైట్!

### ప్రారంభించిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**నీలగిరివార్త - వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** వికారాబాద్ జిల్లా ఎన్నపల్లిలోని మైనారిటీ పాఠశాల, జూనియర్ కాలేజీల్లో కామన్ డైట్‌ను శనివారం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రారంభించారు. స్టోర్ రూం ను సందర్శించి, సన్నబియ్యం, సరుకుల నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంచిందన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకుని భవిష్య



త్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను

మిగతా 2వ పేజీలో...

# ఖర్చు కాదు... పెట్టుబడి!

- కొత్త డైట్ ప్రారంభంలో సీఎం రేవంత్ వెల్లడి
- చిలుకూరు స్కూల్‌లో నూతన మెనూకు శ్రీకారం
- పాఠశాలల్లో ప్రమాణాలు పెంచడమే సర్కారు లక్ష్యం
- ప్రభుత్వ విద్యపై అపోహలను రూపుమాపాలని పిలుపు
- ఎన్నడూ లేనంతగా మెస్ చార్జీలను పెంచామని స్పష్టం
- హాస్టళ్లలో పొరపాట్లపై కఠిన చర్యలుంటాయని హెచ్చరిక
- చిలుకూరు స్కూల్‌లో పిల్లలతో కలిసి సీఎం భోజనం



**నీలగిరివార్త - స్టేట్‌బ్యూరో :** సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో పిల్లల చదువుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఖర్చును తెలంగాణను పునర్నిర్మాణంలో వారిని భాగస్వాములుగా, భవిష్యత్తు తరాలను నిర్మించడానికి పెడుతున్న పెట్టుబడిగా మాత్రమే చూడాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం చిలుకూరు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కామన్ డైట్‌ను సీఎం ఆవిష్కరించారు. పలువురు విద్యార్థులతో మాట్లాడించారు. అనంతరం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అధికారులతో కలిసి అక్కడే భోజనం చేశారు. అంతకముందు సీఎం కార్యక్రమంలో మాట్లాడుతూ, సాంఘిక సంక్షేమ పాఠశాలల ప్రమాణాలను పెంచాలని ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాలు పెంచడానికి ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలని సూచించారు. ప్రైవేటు విద్యా సంస్థలతో పోల్చితే ప్రభుత్వ విద్యాలయాల్లో క్వాలిఫైడ్ టీచర్లు, మంచి వసతులు, మంచి జీతాలు ఉన్నా, ఎందుకు ప్రమాణాలు పెంచలేకపోతున్నామో ఆత్మవిమర్శ చేసుకోవలసిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలోని 26 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 23 లక్షల మంది చదువుతుంటే, 11 వేల ప్రైవేటు పాఠశాలల్లో 33 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో టాలెంట్ ఎక్కువగా ఉంటుందని, ప్రభుత్వ స్కూళ్లలో తక్కువగా ఉంటదన్న అపోహను తొలగించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ స్కూళ్లల్లో చదువుతున్న వారు అనాదలు కాదు. వాళ్లు రాష్ట్ర సంపద అన్న విషయం ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. 8 ఏళ్ళ నుంచి డైట్ చార్జీలను పెంచలేదు. 16 ఏండ్లుగా కాస్మోటిక్ చార్జీలను పెంచలేదు. ప్రజా ప్రభుత్వం అన్నీ పరిశీలించి 40 శాతం మేరకు డైట్ చార్జీలను 212 శాతం కాస్మోటిక్ చార్జీలను పెంచాం. గతంలో ఆరు నెల్లకో సంవత్సరానికో ఒకసారి నిధులు విడుదల చేసే వారు. ఇప్పుడు ప్రతి నెలా 10 వ తేదీలోగా గ్రీన్ చానెల్ ద్వారా నిధులు చెల్లించేలా

మిగతా 2వ పేజీలో...



## కురుమలు మంచి మనుషులు!

- సీఎం రేవంత్‌రెడ్డి కితాబు దొడ్డి కొమురయ్య కురుమ భవనం ప్రారంభోత్సవం
- 98 శాతం కులగణన పూర్తి
- 2 శాతం కాగానే ప్రకటిస్తాం!
- కురుమ కులస్తులకు అన్ని రకాలుగా శాసనసభలో సముచిత స్తానం
- కురుమ సోదీరులు ఎవరికి హాని తలపెట్టని వారు
- దుడ్డు సంఘం పోరాటంతో దళిత, పీడిత వర్గాలకు న్యాయం

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :** హైదరాబాద్ నగరంలోని కోకాపేటలో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన దొడ్డి కొమురయ్య కురుమ భవనాన్ని శనివారం సాయంత్రం సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కడే ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కురుమ

మిగతా 2వ పేజీలో...

## పిల్లల ఎదుగుదలకు తోడ్పడేలా కామన్ డైట్

- చదువులో పేద పిల్లలు, ధనవంతుల పిల్లలతో పోటీపడాలి
- 40 శాతం డైట్, 250 శాతం కాస్మోటిక్ చార్జీల పెంపు
- 5 వేల కోట్లతో యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల నిర్మాణం
- విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి :** పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడే విధంగా ఇందిరమ్మ ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మంత్రి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలం, మహ్మదాపురం లోని గిరిజన గురుకుల బాలుర పాఠశాల, కళాశాలలో కామన్ డైట్ మెనూ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. కామన్ డైట్ మెనూ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రికి విద్యార్థులు, అధికారులు బ్యాండ్ వాయిస్తూ, పూలతో ఘనంగా స్వాగతం పలికారు. ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా రూపొందించిన కొత్త డైట్ మెనూను మంత్రి ప్రారంభించారు. కామన్ డైట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్ని మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేదోని పిల్లలు కూడా ధనికుల పిల్లల్లా చదవాలని, పేదోని పిల్లల కోరికలు తీరేలా ప్రభుత్వం డైట్, కాస్మెటిక్ చార్జీలను పెంచిందన్నారు. ప్రభుత్వానికి

మిగతా 2వ పేజీలో...



## గురుకులాల బిడ్డల గుండెచప్పుడు వినండి !

- సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ హితవు
- దొంగలు పడ్డ ఆరు నెలలకు అన్నట్లుగా గురుకులాల సందర్శన
- పాఠాలు చెప్పేచోట పాముకాట్లతో పసిబిడ్డల ప్రాణాలు పోయాయి.
- బీఆర్ఎస్ గురుకులాల బాటతో ఎట్టకేలకు ప్రభుత్వంలో చలనం

2లో



## భూపాలపల్లిలో మంత్రులు!

- పలు అభివృద్ధి పనులకు శ్రీకారం
- కామన్ డైట్ ప్రోగ్రాం ప్రారంభం

భూపాలపల్లికి చేరుకున్న మంత్రులు దామోదర రాజనర్సింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు.రామన్నగూడెం హెలీప్యాడ్ వద్ద మంత్రులకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,

2లో

## పాలనలో కాంగ్రెస్ సర్కారు విఫలం

- బూటకపు వాగ్దానాలు చేశారు.
- మండలి బిఆర్ఎస్ ప్రతిపక్ష నేత సిరికొండ




**వరంగల్‌బ్యూరో - నీలగిరివార్త :** శనివారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో శాసనమండలిలో బీఆర్ఎస్ పార్టీ సభాపక్ష నేత, ప్రతిపక్ష నాయకుడు ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి , మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి , నన్నపునేని నరేందర్ తో కలిసి మాట్లాడారు. శాసనమండలి బీఆర్ఎస్ పార్టీ సభాపక్ష నేత మధుసూదనా చారి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పై శ్వేతపత్రం విడుదల చేసింది. దానిలో రాష్ట్ర అప్పు 6 లక్షల 70 వేల కోట్ల రూపాయలు అని పేర్కొంది. కానీ కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ ప్రభుత్వం 7 లక్షల కోట్లు అప్పులు చేసిందని తప్పుడు ప్రచారం చేసింది. 6 గ్యారెంటీలు, 420 హామీలు నెరవేర్చలేకే కాంగ్రెస్ నాయకులు అప్పు అప్పు అని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. హామీలు అమలు చేయలేకే అప్పుల ప్రస్తావన తెస్తున్నారు తప్ప వారిలో హామీల అమలుకై చిత్తశుద్ధి లేదు 10 ఏండ్ల క్రితం బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడే నాటికి ఆర్బీఐ హాండ్ బుక్ ఆఫ్ ఇండియా ప్రకారం 72 వేల 658 కోట్ల అప్పును నాటి ప్రభుత్వం స్వీకరించింది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే 15,118 కోట్లు అప్పు చేసింది.

నేడు అది 80 వేల కోట్లు దాటిందని విమర్శించారు. స్థూలంగా తెలంగాణ రాష్ట్ర మొత్తం 4,28,540 కోట్ల అప్పులో 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో చేసిన అప్పు 3,28,499 కోట్లు మాత్రమే. ఇన్నాళ్లు అప్పులు అప్పులు అని కాంగ్రెస్ చేసిన ప్రచారం తప్పుడుదని నిరూపితమైంది ఇకనైనా కాంగ్రెస్ నాయకులు అప్పులు అప్పులు అనడం బంద్ చేయాలి. ఈ ఏడాది పాలనలో కూల్చివేతలు, ప్రేలాపనలు, ప్రగల్భాలు తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదు. రాష్ట్రంలోని ఏ ఒక్క వర్గానికి కాంగ్రెస్ న్యాయం చేయలేదు. రాష్ట్రంలో 2 లక్షల రుణమాఫీ పూర్తి కాలేదు. రైతుబంధు బంద్దైంది హీర్యా నాయక్ అనే రైతు చేతులకు బేడీలు వేశారు. ప్రశ్నిస్తే జైల్లో వేస్తాము అనే ధోరణిలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఉన్నారు. సీఎంకు అహంకారం, అనుభవ రాహిత్యం ఉన్నాయి. కానీ తెలంగాణ

మిగతా 2వ పేజీలో...

## ఏపీ కాంగ్రెస్ కకావికలం!

- లోపించిన పార్టీ నిర్మాణ కృషి
- పార్టీ అన్ని విభాగాలలో నిర్లక్ష్యం
- పునర్నిర్మాణ పేరుతో పదవుల లొల్లి
- గుడ్డివాడి చందాన పార్టీ పనితీరు
- ఉత్తుత్తి కమిటీలతో నాయకత్వం కరువు
- పలు క్యాడర్లపై సమీక్షించాల్సిందే?
- పార్టీలో కనిపించని కార్మిక వర్గం
- మహిళా విభాగానికి దక్కని గౌరవం
- కిసాన్ సెల్ యూనియన్ పరిస్థితేంటీ?






**(కంచర్ల నాగేశ్వరరావు గౌడ్), బ్యూరోఇంచార్జీ - నీలగిరివార్త:** 1947లో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భారతదేశంలో ఎక్కువ సమయం(49 సంవత్సరాలు) అధికారంలో ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్. భారతదేశానికి తొలి ప్రధానమంత్రి అయిన పండిట్ జవహర్ లాల్ నెహ్రూ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ సామ్యవాద విధానాలను అనుసరించి ప్రణాళిక సంఘాన్ని ఏర్పరచి,పంచవర్ష ప్రణాళికలను ప్రవేశపెట్టి అమలు చేసింది. నెహ్రూ తరువాత లాల్ బహదూర్ శాస్త్రి స్వల్పకాల పరిపాలన తరువాత, ఇందిరా గాంధీ పార్టీ నాయకత్వం చేపట్టింది. స్వాతంత్ర్యం తరువాత జరిగిన 17 సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ 7 సార్లు స్వయంగా మెజారిటీ సాధించగా,మరో మూడు సార్లు కూటమిని ఏర్పరచి అధికారానికొచ్చింది. మొత్తం 54 సంవత్సరాల పాటు కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పరిచి దేశంలోని బడుగు బలహీన వర్గాలకు,సాగు నీటిపారుదల గల ఎన్నో బహుళ ప్రాజెక్టులను పూర్తి చేసి రైతన్నలకు వెన్నుదన్నుగా నిలబడ్డ ఏకైక పార్టీ కాంగ్రెస్. ఇంతటి గొప్ప చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ లో ఉమ్మడి ఆంధ్ర పై కన్నెరజేసి.. ఉదర స్వభావం కలిగిన ఓ ద్విగిజేయుడు నాడు చేసిన తప్పిదమే..ఆంధ్రాలో కాంగ్రెస్ పార్టీకి శాపంగా మారాయి. ఈ యొక్క శాప విమోచనం నుండి, ప్రాంతీయ పార్టీల బానిసత్వ సంకెళ్ల నుండి ఆంధ్ర రాష్ట్ర ప్రజలను విడిపించే, నడిపించే చరిష్మా గల ప్రజానాయకులు నేటి కాంగ్రెస్ పార్టీ నిర్మాణ భాగస్వామ్యంలో లేకపోవడం గమనర్హం. ప్రస్తుతం ఆంధ్రాలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం పరిస్థితి ఎలా ఉందంటే..?సరియైన పార్టీ పంథాను రూపొందిస్తే సరిపోతుందనీ,దానిని గొప్పగా చాటి చెప్పి సాధారణ సిద్ధాంత ప్రతిపాదనగా,తీర్మానాలుగా వివరించితే చాలునని,దానిని ఏకగ్రీవంగా

మిగతా 2వ పేజీలో...



## ప్రకాశం జిల్లాలో వైకాపా ఎన్నికల బహిష్కరణ

- కూటమి ప్రభుత్వ అరాచకంతో నిర్ణయం
- ఎన్నికల్లో ఇతరులు పోటీ చేయకుండా పోలీసులతో అడ్డగింత
- పలు చోట్ల దాడులకు తెగబడుతున్న ఎన్డీఏ కూటమి శ్రేణులు
- అభ్యర్థులకు నోడ్యూ సర్టిఫికెట్ ఇవ్వకుండా కొందరు ఎమ్మార్వోల బరితెగింపు
- వెలుగులోకి తెస్తున్న మీడియాపై కూడా పలుచోట్ల దాడులు

2లో

# గురుకులాల బిడ్డల గుండెచప్పుడు వినండి !

## సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ హితవు

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**



కెమెరాల ముందు హడావుడి చేయడంతో సరిపెట్ట కుండా గురుకులాల బిడ్డల గుండె చప్పుడు వినా లని, గురుకులాల్లో సమస్యల్ని పరిష్కరించాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. తెలంగాణలోని గురుకులాలను, హాస్టళ్లను నేడు రేవంత్ సహా అయన కేబినెట్ మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు నేడు సందర్శించి అక్కడి విషయాలను తెలుసుకుంటున్న నేపథ్యంలో కేటీఆర్ ట్వీట్ చేశా రు. దొంగలు పడ్డ ఆరు నెలలకు అన్నట్లు పాల కు లు ఇప్పుడు గురుకులాలను సందర్శించడం రేవంత్ మొదలు పెట్టారని విమర్శించారు. విద్యా ర్థుల ఆవేదనపై బీఆర్ఎస్ కల్పించుకుని గురుకులాల బాట పట్టడంతో ఎట్టకేలకు ప్రభుత్వంలో చలనం వచ్చిందని అన్నారు. నామమాత్రం గా సందర్శించి, ఫోటోలు దిగి రాకుండా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. ఏడాది పాలనలో సంక్షేమ పాఠశాలలను సంక్షోభంగా రేవంత్ రెడ్డి మార్చేశారని విమర్శించారు పిల్లలకు నాణ్యమైన భోజనం పెట్టడం కూడా ఈ ప్రభుత్వానికి చేతకావ డం లేదంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గురుకులాల విద్యార్థులను తమ హయాంలో ఎవరెస్ట్ ఎక్కించి రికార్డులు సృష్టించేలా చేశామని, రేవంత్ రెడ్డి సర్కారు మాత్రం విద్యార్థులను ఆసుపత్రి మెట్లు ఎక్కించిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ఏడాది పాలన లో సామాన్య విద్యార్థులు, వారి వారి తల్లిదండ్రుల్లో భయాందోళనలు నింపిందని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పారు. పాఠాలు చెప్పేచోట పాము కాట్లతో పసిబిడ్డల ప్రాణాలు పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.

# దొనకొండ కారిడార్ కలేనా?

- పుట్లూరి కొండారెడ్డి
- పట్టించుకోని తెలుగుదేశం పార్టీ
- దశాబ్ద కాలంగా ఊరింపు
- దృష్టి పెట్టని జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు
- వెలుగొండ, దొనకొండ కాంగ్రెస్‌తోనే సాధ్యం!

**(కంచర్ల నాగేశ్వరరావు గౌడ్),**
**బ్యూరో ఇంచార్జీ- నీలగిరివార్త :**



విభజన అనంతరం రాష్ట్రంలో అధిక ప్రభుత్వ భూము లున్న ప్రాంతంగా దొనకొండను నాడు, నేడు ఇప్పటి అధికార పార్టీ టీడీపీ ప్రభుత్వమే గుర్తించింది. ఈ ప్రాంతంలోని ప్రభుత్వ భూముల్లో పరిశ్రమలను ఏర్పాటు చేస్తామని కూడా ప్రకటించింది. భూములకు సంబంధించిన పూర్తిస్థాయి సమాచారం నాడే ఇవ్వాల ని ఉత్తర్వులు జారీచేసింది. దీంతో సంబంధిత అధికా రులు రెండు విడతలుగా ఈ ప్రాంతంలోని భూము లను పూర్తి స్థాయిలో సర్వే చేసి అందులో పట్టాభూమి 4,407.62 ఎకరాలు,ప్రభుత్వ భూమి 12,367.95 ఎకరాలు,అసైన్‌మెంట్ భూమి 8,287.28 ఎకరాలు,మొత్తంగా 25,061 ఎకరాల భూమిని సర్వే ద్వారా నిర్ధారించిన నాటి,నేటి అధికార తెలుగుదేశం పార్టీనే నేటికి కూడా పశ్చిమ ప్రకాశం అంటేనే అభివృద్ధి జరగకూడదు అంటూ కంకణం కట్టుకున్నట్లుగా చంద్రబాబు నిర్లక్ష్య వైఖరికీ ఇదే నిదర్శనం అంటూ కాంగ్రెస్ పార్టీ దర్శి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి " పుట్లూరి కొండారెడ్డిహాˆ శనివారం నాడు దర్శి నియోజకవర్గంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోహాˆ నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడటం జరిగింది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రజలు ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ప్రజా సంక్షేమం,ప్రకాశంజిల్లా ప్రగతితో మాకేం పని లేదంటూ వ్యవహరిస్తున్న తీరును క్షుణ్ణంగా పరిశీలించాలంటూ ఆయన కోరుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలన్న, వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కావాలన్నా, దొనకొండ కారిడార్ను ఏర్పాటు చేయాలన్న, మార్కాపురం జిల్లా కేంద్రంగా ప్రకటించాలన్న, ఒంగోలు పోతురాజు కాలువ పునరుద్ధరణ జరగాలన్న,ప్రభుత్వ పాలసీతలికరణ కేంద్రాలు ప్రారంభించాలన్న,ప్రాంతీయ పార్టీల కుల రాజకీయాల నుండి ఆంధ్రులను కాపాడాలన్న కేంద్రంలోనూ,ఆంధ్రలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే ఏకైక మార్గం అంటూ ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశం జిల్లాలో వైకాపా ఎన్నికల బహిష్కరణ

## కూటమి ప్రభుత్వ అరాచకంతో నిర్ణయం

**(కంచర్ల నాగేశ్వరరావు గౌడ్),**
**బ్యూరో ఇంచార్జీ- నీలగిరివార్త :**



ప్రకాశంజిల్లాలో సాగు నీటి సంఘాల ఎన్నికలను అప్రజాస్వామికంగా నిర్వహిస్తున్న కూటమి ప్రభుత్వ వైఖరికి నిరసనగా, శనివారం నాడు నిర్వహించిన సాగునీటి సంఘాల ఎన్నికలను బహిష్కరించడంతో ఎన్నికలంతా ఏకపక్షంగా నిర్వహించడం జరిగింది. అడపదడప తెలుగు తమ్ముళ్ల మధ్య ఆధిపత్య పోరు తో పలుచోట్ల చిన్నపాటి ఘర్షణలు జరిగినప్పటికీ మొత్తంగా సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకపక్షం గానే కొనసాగడం గమనర్హం. మరి కొన్ని చోట్ల తెదేపా అసెంబ్లీ ఇన్చార్జిలకు వ్యతిరేకంగా ఉ న్నటువంటి వర్గ తెదేపా నేతలకు అధిక శాతం సంబంధిత పోలీస్ శాఖ అధికారులతో బలవంతపు ఒత్తిడిలకు గురి చేయండంతో మరికొందరు మనస్థాపానికి గురై మీడియా ఎదుటనే నామినేషన్ పత్రాలను(మురారిపల్లి గ్రామంలో)చింపివేయడం జరిగింది. ఏటాకేలకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అధికార పవర్ తో ముందుగానే నిర్ణయించుకున్న ఏకపక్ష ధోరణితో సంపూర్ణంగా సాగు నీటి సంఘాల ఎన్నికలు నిర్వహించుకోవడం శోచనీయం.

# ఖర్చు కాదు..పెట్టుబడి!

మొదటిపేజీ తరువాయి..

నిర్ణయం తీసుకున్నాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్ దశ, దిశను మార్చడానికి, తెలంగాణ పునర్నిర్మాణంలో వారిని భాగస్వామ్యం చేయాలన్న లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోంది. భవిష్యత్తులో కూడా రెసిడెన్షియల్ స్కూళ్లను పరిశీలిస్తా. తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవు. విద్యార్థులతో మెస్ మేనేజ్‌మెంట్ కమిటీలు ఏర్పాటు చేసి వారిని భాగస్వా ములను చేయడం ద్వారా అవసరమైన ఆహారాన్ని వారే ఎంపిక చేసుకునే అవకాశం ఏర్పడుతుం ది. ప్రతిసారీ విద్యా సంవత్సరం ప్రారంభంలో ఏదో ఒక సమస్య రాకుండా ముందుగానే పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ వంటి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించాం. స్కూల్ యూనిఫామ్ బాధ్యతను రాష్ట్రంలోని మహిళా సంఘాలకు అప్పగిం చాం. కుట్టు పనికి ఇచ్చే రుసుమును కూడా రూ.25 నుంచి రూ.75 కు పెంచాం. స్కూళ్లకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించాం. వారంలో రెండు మూడు రోజులు రెసిడెన్షియ ల్ స్కూళ్లను సందర్శించాలని ప్రజాప్రతిని ధులు, అధికారులను ఆదేశించామని చెప్పా రు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్నం మహేం దర్ రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య, కలెక్టర్‌తో పాటు అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలను ఎన్నో చూశా!

మొదటిపేజీ తరువాయి..

టెండర్ల దశలోనే వివాదాస్పదంగా మారడంతో ప్రభుత్వ యంత్రాంగానికి సవాల్‌గా భూసేకరణ మారింది. హైదరాబాద్ నగరంలో ఇప్పటికే హైడ్రా పలు అక్రమ కట్టడాలను కూల్చివేసిన విషయం తెలిసిందే! తాజాగా ట్రాఫిక్ కి అడ్డంకిగా ఉన్న కొన్ని నిర్మాణాలను కూల్చివే-యాలని ట్రాఫిక్ అధికారులు భావించారు.

# ఎన్నపల్లిలో కామన్ డైట్!

మొదటిపేజీ తరువాయి..

సద్వినియోగం చేసుకో వాలన్నారు. విద్యార్థులు మరింత మెరుగైన విద్యను అభ్యసించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ నారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, ఆర్డీవో వాసు చంద్ర , కళాశాల ప్రిన్సిపాల్ మహబూబ్ పాతిమా , మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శంషాద్ బేగం తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రులు

**భూపాలపల్లి - నీలగిరివార్త :**



భూపాలపల్లికి చేరుకున్న మంత్రులు దామోదర రాజనర్సింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు. రామన్నగూడెం హెలిప్యాడ్ వద్ద మంత్రులకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ. అనంతరం భాగిర్దిపేట ఆర్చి వద్ద గణపురం మండలం బుద్దారం గ్రామం నుండి రేగొండ మండలం కొడవటంచ గ్రామం వరకు రూ.50 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రులు శంకుస్థాపన చేశారు. అనంతరం గణపురం మండలం గాంధీనగర్ యంజేపీ గర్ల్స్ స్కూల్ లో నూతన డైట్ మెనూ ను మంత్రులు, ఎమ్మెల్యే, కలెక్టర్ ప్రారంభించారు. అక్కడే విద్యార్థినీలు, వారి తల్లిదండ్రులతో కలిసి మంత్రులు, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఎస్పీ మధ్యాహ్న భోజనం చేశారు.

# గంటకు రూ.10లక్షలు?

మొదటిపేజీ తరువాయి..



అంటే ఆ సినిమాలో నటించిన హీరో దగ్గర నుంచి అందులో నటించిన ఒక గెస్ట్ రోల్ వరకు ఫేమస్ అవుతారు. ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాలను ఊపేస్తున్న పేరు అల్లుఅర్జున్. సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాట కేసులో అల్లు అర్జున్ ను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెల్సిందే! నాం పల్లి కోర్టులో విచారణకు అల్లు అర్జున్ ను హాజ-రుపర్చారు. కోర్టు ముందు 14 రోజుల రిమాండ్‌ను విధించింది. ఆ తరువాత వెంటనే బన్నీకి మధ్యంతర బెయిల్ ను మంజూరు చేసింది. దానికి కారణం ఖచ్చితంగా బన్నీ లాయర్ నిరంజన్ రెడ్డి అనే చెప్పాలి. వైసీపీ అధినేత జగన్ కు పర్సనల్ లాయర్ గా ఒక మంచి గుర్తింపును తెచ్చుకున్నాడు. నిరంజన్ రెడ్డి కేవలం లాయర్ గానే కాదు నిర్మాతగా కూడా సుపరిచితుడే. క్షణం, ఘాజి ఆచార్యలాంటి సినిమాలు నిర్మించాడు. అయినా కూడా చాలా తక్కువ మందికి మాత్రమే నిరంజన్ రెడ్డి తెలుసు. ఇక ఇప్పుడు బన్నీ కేసు వలన మరింత ఫేమస్ అయ్యాడు. కోర్టులో నిరంజన్ రెడ్డి మాట్లాడిన లాజిక్స్ కు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. పైన ఆ తల్లి, అబ్బాయిపడి పోయినా కూడా చాలామంది పోలీసులు పై ఫ్లోర్ నుంచి గ్రౌండ్ ఫ్లోర్ కి వచ్చేసారు. అంటే పోలీసులుకూడా అల్లు అర్జున్ చూడడానికి కిందకు వచ్చేసారు. అంతేకాకుండా ఇండియాలో క్రికెట్ మ్యాచెస్ జరిగితేపోలీస్‌ఆఫీసర్లంతా మ్యాచ్ చూ-స్తారు. అది కానీ బయట దేశాల్లో మ్యాచ్ జరిగితే వాళ్లంతా క్రౌడ్ ను చూస్తారు అంటూ చెప్పిన విధానం అందరి దిమ్మలు తిరిగేలా చేసింది. దీంతో అసలు నిరంజన్ రెడ్డి ఒక్కో కేసుకు ఎంత తీసుకుంటాడు? అల్లు అర్జున్ కేసుకు నిరంజన్ రెడ్డి ఎంత తీసుకున్నాడు?అని మీడియా లో చర్చలు మొదలయ్యాయి. అందుతున్న సమాచారం ప్రకారం ఇప్పటివరకు నిరంజన్ రెడ్డి ఒక్కో గంటకు సాధారణంగా రూ. 5 లక్షలు వరకు తీసుకుంటాడట. కేవలం ఒక గంట వాదించినందుకు రూ. 5 లక్షలకు పైనే అందుకునే ఆయన ఇదిబాగా హై ప్రొఫైల్ కేసు కాబట్టి గంటకు రూ.10 లక్షల పైనే అందుకున్నట్లు సమాచారం. దీంతో ఫ్యాన్స్ షాక్ అవుతున్నారు. కేవలం లక్షల్లోనేనా ఫీజు? అదేంటి కేవలం లక్షల్లోనే నా ఫీజు? మేము కోట్లలో అనుకున్నామే!అని కామెంట్స్ పెడుతున్నారు. ఇంకా మధ్యంతర బెయిల్ మా-త్రమే కాబట్టి ఇంకా నాలుగువారాల తరువాత మళ్లీ కేసు కొనసాగుతోంది. అప్పుడు కూడా నిరంజన్ రెడ్డినే వాదించాలి. ఈ కేసు ముగిసేలోపు నిరంజన్ రెడ్డి కోట్లలోనే అందుకొంటారు మరి?

# పిల్లల ఎదుగుదలకు తోడ్పడేలా కామన్ డైట్

మొదటిపేజీ తరువాయి..

అదనంగా సుమారు 500 కోట్ల భారం పడుతున్న ప్పటికీ, దీనిని భారంగా కాక, బాధ్యతగా చేశామని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలే కాక ఇవ్వని వాటిని కూడా అమలు చేస్తున్నామన్నా రు. గడిచిన పది సంవత్సరాల్లో గత ప్రభుత్వం పేదవారి పిల్లలను పట్టించుకోలేదని, ఇందిరమ్మ రాజ్యంలో హాస్టల్ విద్యార్థులకు డైట్ చార్జీలు నలభై శాతం కాస్మోటిక్ చార్జీలు 250 శాతానికి పెంచా మని అన్నారు. డైట్ చార్జీలను 3 నుంచి 7వ తర గతి విద్యార్థులకు 950 నుంచి1330 రూపాయ లకు, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 1100 నుంచి 1540 రూపాయలకు, ఇంటర్ నుంచి పీజీ విద్యార్థులకు 1500 నుంచి 2100 రూపా-యలకు ప్రజా ప్రభుత్వం పెంచిందని, అదేవిధంగా కాస్మోటిక్ చార్జీలను బాలికలకు 7వ తరగతి వరకు 55 నుంచి 175 రూపాయల వరకు, 11 సంవత్స రాల వయస్సు పైగల బాలికలకు 75నుంచి 275 రూపాయలకు, బాలురు 7వ తరగతి వరకు 62 నుంచి 150 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలురు 62 నుంచి 200 రూ-పాయలకు పెంచినట్లు మంత్రి తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 150 కోట్ల రూపాయల తో ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణం చేస్తు న్నట్లు, అన్ని సదుపాయాలు ఇంటర్నేషనల్ స్థాయి లో ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన అన్నారు. 52 నుంచి 54 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాలకు ఈ సంవత్సరం బడ్జెట్ లోనే నిధులు కేటాయించుకు న్నామని, త్వరలోనే నిర్మాణాలు చేపడతామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో కొన్ని చేసాం, ఇంకా కొన్ని చేయాల్సి ఉందని, గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసం వల్ల ఇబ్బందులు కలిగాయని, అన్ని చక్కదిద్దుకొని, ఇచ్చిన ప్రతి మాటను నెరవేరు స్తామన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లల ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతుందని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో విద్య, వైద్యం కి పెద్దపీట వేశామని మంత్రి తెలిపారు. ప్రయివే టుకు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యం అందిస్తు న్నామని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా పేద వారికి 10 లక్షల ఉచిత వైద్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పిల్లలతో కలిసి భోజనం చేశారు. అంతకుముందు మంత్రి, పా-ఠశాలలో సిద్ధం చేసిన వంటలను పరిశీలించారు. స్టోర్ రూమ్ పరిశీలించారు. సామాగ్రి ఎన్ని రోజు లకు వస్తున్నది వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రుడ్లను పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న పా-ఠశాల భవన పనులను పరిశీలించారు. ఈ కార్యక్ర మంలో గిరిజన సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ శ్రీనివాస రెడ్డి, సిఇ శంకర్, డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి, ఇఇ తానాజీ, తహసీల్దార్ రామకృష్ణ, పాఠశాల ప్రిన్సిపాల్, అధికారులు, ప్రజాప్రతిని ధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

# కురుమలు మంచి మనుషులు!

మొదటిపేజీ తరువాయి..

సోదరులు ఎవరికి హాని తలపెట్టలేని మంచి మనసున్న వారు అని కొనియాడారు. అలాగే సాయుధ రైతాంగ పోరాటంలో దొడ్డి కొము రయ్య చేసిన విరోచిత పోరాటాన్ని గుర్తు చేశా రు. అలాగే దుడ్డు సంఘం పోరాటంతో దళి తులు, పీడిత వర్గాలకు న్యాయం చేశారని చెప్పుకొచ్చారు. అలాగే కురుమ సోదరుల పిల్లలు గతంలో మాదిరిగా గొర్రెలు, బర్రెలు పెంచడం, చేపలు పట్టడం వంట పనులు కాకుండా అన్ని రంగాల్లో రాణిస్తూ కురుమల పిల్లలు డిగ్రీలు, పీజీలు చేసి ప్రభుత్వ ఉద్యో గాలతో పాటు ప్రైవేట్ ఉద్యోగాల్లో రాణించా లని ఇందుకోసం కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుం టుందని కురుమ సోదరులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఎవ ౖనా తమ భూములను అమ్మాలనుకుంటే కురుమ సోదరులకు అమ్మాలని వారు మా-త్రమే నిజాయితీ గా డబ్బును నడుముకు కట్టుకొని తీసుకొచ్చి భూమిని కొనుగోలు చేస్తారని చెప్పుకొచ్చారు. అలాగే ఇప్పటికే 98 శాతం కులగణన పూర్తయిందని, మిగిలిన రెండు శాతం పూర్తవ్వగానే కురుమ కులానికి సంబంధించిన పూర్తి సమాచారం వస్తుందని, ఆ తర్వాత కురుమ కులస్తులకు అన్ని రకాలుగా శాసన సభలో సముచిత స్థానం కల్పిస్తామని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి హామి ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం కురుమలకు పెద్దపీట వేస్తుందని.. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే.. మొదటి సారి ఎమ్మెల్యే అయిన బీర్ల ఐలయ్యకు ప్రభుత్వ విప్ పదవి ఇచ్చామని కొనియాడారు. అలాగే బీర్ల ఐలయ్య విప్ గా ఉండటం వల్లనే నేడు రాష్ట్ర ప్రభుత్వం మొత్తం కోకాపేటలో ఉందని తెలిపారు. అలాగే కురుమలకు సామాజిక న్యాయం జరగాలంటే రాజకీయంగా అవకాశం వచ్చిన వారు ఎక్కడున్నా గెలిపించుకోవాలని, అలా జరిగినప్పుడే కురుమ జాతి బాగుపడుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో దొడ్డి కొమురయ్య పేరు శాశ్వతంగా నిలిచిపోయేల ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కురుమ సంఘం నేతలకు సీఎం హామీ ఇచ్చారు. హైదరాబాద్ నగరంలోని కోకాపేటలో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన దొడ్డి కొమురయ్య కురుమ భవనాన్ని శనివారం సాయంత్రం సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు.

**Lost Passports**

This is to inform the public that a bag containing passports belonging to me and my family members fell from my bike while I was going from Hayatnagar to Kuntlur. The bag contained passports and other documents. If anyone finds the bag, please inform the following address.

**Address :**
Surakanti Rajasekhar Reddy Plot No. 25, Dattatreya Nagar, Near Mathar Dairy, Hayatnagar Ranga Reddy, Telangana. 501505 India.
**Phone No. 9347223434.**

**Passport details**
1) Surkanti.Rajashaker reddy s/o S Narayana reddy passport No : **v6394741.**
2) Surkanti.shirisha Reddy w/o S.Rajashaker reddy passport No : **N1776789.**
3) Surkanti .Aruna w/o S.Narayana reddy. passport No : **V6394743.**
4) Surkanti.Aishwarya Reddy d/o S.Rajashaker reddy. passport No : **U7565994.**
5) Surkanti.manisha Reddy d/o S.Rajashaker reddy passport No : **V6394385.**
6) Surkanti.shiva Reddy s/o S.Rajashakerreddy passport No: **S1974946**

# పాలనలో కాంగ్రెస్ సర్కారు విఫలం

మొదటిపేజీ తరువాయి..

ధ్యేయంగా ఏర్పడిన బీఆర్ఎస్ హయాంలో, కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరిగింది. సంక్షేమ ఫలాలు అందరికీ అందాయి. అభివృద్ధిలో అన్ని రంగాల్లో తెలంగాణ నెంబర్ 1గా నిలిచింది. ఈ ఏడాది కాంగ్రెస్ పాలనలో హైడ్రా పేరిట కూల్చివేతలు, కేసులు చేస్తూ దుర్మార్గపు పాలన చేస్తున్నారు. తాండూరు లోని గురుకుల విద్యార్థిని ఫుడ్ ఫాయిజన్ అయితే హాస్పిటల్ కి తీసుకురాకుండా దాచే ప్రయత్నం చేసింది, హాస్టల్‌లోనే చికిత్స చేశారు. అయితే ఆరోగ్యం పరిస్థితి విషమించే సరికి అమ్మాయిని హాస్పిటల్ కి తీసుకొచ్చారు... దీంతో ఈరోజు నేను, హరీశ్ రావు నిమ్స్ హాస్పిటల్కి వెళ్లాం ఆ అమ్మాయిని పరిశీలించాం. ఈ ఘటన అమానుషం, అమానవీయం. బీఆర్ఎస్ ప్రభుత్వంపై పార్టీ ఫిరాయింపులు విమర్శలు చేస్తున్న భట్టి విక్రమార్క ఒక్కసారి వారి ముఖ్యమంత్రి ఎన్ని పార్టీలు మారాడో. భట్టి ఎవరికి వంత పాడుతున్నారో ఆలోచించుకోవాలి. సీఎంది ప్రశ్నిస్తే కేసులు పెట్టి, జైళ్లలోకి పంపించాలనే సంకుచితత్వం. తెలంగాణ ప్రజల ప్రయోజనాలే లక్ష్యం పనిచేసే పార్టీ బీఆర్ఎస్ నాయకుడు మా కేసీఆర్ ప్రజలకు అన్యాయం జరిగితే ప్రశ్నిస్తాం ఎదురిస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వం వాస్తవాలను కప్పిపుచ్చే ప్రయత్నం చేస-న్తున్నారు , ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారు. గ్యారెంటీలు, హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే వరకు పోరాడుతాం. రేవంత్ రెడ్డి హోదాకు తగ్గ విధంగా వ్యవహరించడం లేదు, ప్రతిపక్ష నేతగా వ్యవహరించినట్లుగా నేడు ముఖ్యమంత్రి గానూ అలాగే వ్యవహరిస్తున్నాడు... బాషా, వ్యవహా రం మార్చు కోవాలి రేవంత్ రెడ్డి ప్రేలాపనలు పేలుతున్నారు. అయితే ప్రజలకు కావాల్సింది పథ కాలు, ఫలాలు, ఫలితాలు కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలనలో ప్రజలు మోసపోయామని గమనించారు, ఇప్పటికైనా పద్ధతి మార్చుకుని ప్రజలకు మంచి చేయండి లేదంటే ప్రజలే సరైన సమయంలో గుణపాఠం చెబుతారు.

# ఏపీ కాంగ్రెస్ కకావికలం!

మొదటిపేజీ తరువాయి..

ఆమోదింప చేస్తే అంతా అయిపోయినట్లేనని, విజయం దానంతటికదే, యధాలపంగానే వస్తుం దని నేటి కాంగ్రెస్ పాలకురాలు అనుకుంటు న్నారు. కానీ అది తప్పు. అదొక పెద్ద భ్రమ. ఇటు వంటి ఎన్డీఏ కూటమి ప్రభుత్వాల భ్రమలో నేటి కాంగ్రెస్ నాయకురాలుకు నేటికీ సీఎంగా జగన్ నే ఊహించుకున్నట్లుగా,పొద్దున లేస్తే నిద్రపోయేం త వరకు జగన్ అక్రమాలు,జగన్ , జగన్ అంటూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వ వైఫల్యాల పై కాంగ్రెస్ పార్టీ నిర్మాణ నాయకత్వ సమస్యల గురించి ప్రజ లకు అవగాహన కల్పించి,పోరాటాలకు పిలుపుని వ్వాల్సింది పోయి,క్షణం క్షణం జగన్ మంత్రం జపించడం ఎంతవరకు సబాబు అంటూ రాజ కీయ మేధావులు అభిప్రాయపడుతున్నారు. ఇక పోతే పార్టీ నిర్మాణంలో కార్యకర్తల ఎంపిక ప్రమో షన్స్ జరక్కుండా,అధిక సంఖ్యలో " వలసనేతలకే కీలక పదవులను కేటాయించడంలో ఆంతర్యం ఏమిటో..? ఆమె ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పార్టీకి కేడర్లు ఒక బంగారు గని వంటి వారిని,వారొక తరగని నిధి అనీ వారి విలువలను గుర్తించి గౌరవించడం చేయ్యకపోగా అమాంతం సీనియర్ల క్యాడర్ మొత్తా న్ని,పార్టీ ఎజెండా క్యాడర్ను పక్కకు నెట్టేసి,ఏపీ కాంగ్రెస్ నేతలెవరితో సంబంధాలు లేకుండా, కనీసం సలహా సూచనలు కూడా తీసుకో కుండా,కాంగ్రెస్ కార్యకర్తల అభిప్రాయాలు తెలు సుకోకుండా నియంత పోకడలకు పోయి కార్యక ర్తల ఎంపిక ప్రమోషన్స్ను..సినిమా టికెట్ల వలె పంచి పెడితే రానున్న రోజుల్లో ఒకవేళ జమిలి ఎన్నికలు వస్తే అప్పుడు కూడా 2024 వలె 2027లో కూడా డక్ ఔట్ కాక తప్పదు.. నేటికీ కాంగ్రెస్ పార్టీ ఆంధ్ర నాయకత్వం ఆచరణ కృషిలో లేకపోవడంతో ఆర్థిక ప్రచారాలలో,ఆర్థిక విజయా లలో పూర్తిగా తలమునకలైపోయి పార్టీ రాజ కీయ సమస్యలను మరిచిపోతే ఆనాటి కాంగ్రెస్ పార్టీ కృషి నేడు ఆంధ్రాలో గుడ్డివాడు తడుముకుంటు న్నట్లుగా ఉందని కాంగ్రెస్ కార్యకర్తలు వాపోతు న్నారు. ఇప్పటికైనా నేటి ఆంధ్ర కాంగ్రెస్ పాలకులు స్పందించి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల దృష్టిని, పార్టీ రాజకీయ సమస్యల పైకి మళ్లించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్న తెలుసుకొని తద్వారా ఆర్థిక విజ యాలను రాజకీయ కృషితో జతచేసి ఆ విజయా లతో పాటుగా పార్టీ రాజకీయ కృషి విజయవంత మయ్యేట్లుగా చేయగలగాలంటూ ఇదంతా జరగా లంటే కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ తెలిసి చేసిన,తెలియకుండా చేసిన,చేయవలసి వచ్చి చేసిన ఆమె నిర్ణయానికి అక్షరాల బలైంది ఆంధ్రులు మాత్రమే. కావున సోనియాగాంధీ స్పం దించి ఆంధ్రాకు చరిష్మా కలిగిన నాయకత్వాన్ని ఎంపిక చేసి తద్వారా ఎన్డీఏ కూటమి ప్రభుత్వాల గారడి పరిపాలన నియంత విధానాల పై ప్రజలకు ఓవైపు అవగాహన కలిగిస్తూ,మరొకవైపు అవసర మైతే ప్రజా ఉద్యమాలకు కూడా పిలుపునిచ్చే ఉ ద్యమ ప్రజా నాయకత్వాన్నికీ అవకాశం కల్పించి పోరాటాలు చేస్తే తప్పా..ఆంధ్రాలో కాంగ్రెస్ మూడు రంగుల జెండా రెపరెపలాడే పరిస్థితి ఏర్పాడింది అంటూ కాంగ్రెస్ పార్టీ నిఘా విభాగాల విశ్వసనీయ సమాచారం.

## సెన్సార్ బోర్డు మెంబెర్‌గా భవాని..

**నీలగిరివార్త - ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**



రాష్ట్రంలో కొత్త సెన్సార్ బోర్డు ఏర్పాటు అయి న నేపథ్యంలో బోర్డు మెంబెర్‌గా సామాజిక సేవా సంస్థల గౌరవ అధ్యక్షురాలు కళ్లెపు భవాని సభ్యురాలిగా నియమితులయ్యారు. గత దశాబ్ద కాలంగా రాష్ట్రంలో మహిళలు, బాలల హక్కులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తు సామాజిక సేవ, సాంస్కృతిక రం గంలో భవాని ముందున్నారు. ఈ సందర్భం గా కళ్లెపు భవాని శనివారం మీడియాతో మాట్లాడుతూ తన నియామకం పట్ల మినిస్టరి ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్ క్యాస్టింగ్ తోపా టుగా కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**పాస్‌పోర్ట్స్ పోయినవి**

ఇందుమూలంగా యావత్ ప్రజానీకానికి తెలిజేయునది ఏమనగా నా యొక్క మరియు మా కుటుంబ సభ్యులకు సంబందించిన పాస్ పోర్ట్స్ గల బ్యాగ్, బైక్ లో పెట్టి హయత్నగర్ నుండి కుంట్లూర్ కు వెళ్తున్న క్రమంలో పడిపోయింది , అట్టి బ్యాగ్ లో పాస్ పోర్ట్స్ మరియు ఇతర పత్రాలు ఉన్నవి కావున ఇట్టి బ్యాగ్ ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రెస్‌కు సమాచారం ఇవ్వగలరని మనవి.

**చిరునామా:**
**సురకంటి రాజశేఖర్ రెడ్డి**
ప్లాట్ నెంబర్ 25, దత్తాత్రేయనగర్,
నియర్ మథర్ డైరీ, హాయత్‌నగర్
రంగారెడ్డి, తెలంగాణ. 501505 ఇండియా.
**ఫోన్ నెంబర్ : 9347223434.**

**పాస్‌పోర్ట్ వివరాలు :**
1) సుర్కంటి.రాజశేకర్ రెడ్డి, s/o S.నారాయణ రెడ్డి. పాస్‌పోర్ట్ నెం, **V 6394741.**
2) సుర్కంటి.శిరీషా రెడ్డి, w/o S.రాజశేఖర్ రెడ్డి నెం: **N 1776789.**
3) సుర్కంటి అరుణ, w/o S.నారాయణ రెడ్డి. నం : **V6394743.**
4) సుర్కంటి.ఐశ్వర్యరెడ్డి, d/o S.రాజశేకర్ రెడ్డి. నం : **U 7565994.**
5) సుర్కంటి.మనీషా రెడ్డి, d/o S.రాజశేకర్ రెడ్డి నెం : **V 6394385.**
6) సుర్కంటి.శివా రెడ్డి, s/o S.రాజశేఖర్ రెడ్డి నం : **S1974946**

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త





# గంటవాని పల్లె నీటి సంఘం చైర్మన్‌గా సింగంశెట్టి కోటేశ్వరరావు ఏకగ్రీవ ఎన్నిక





పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 14.

పెద్దదోర్నాల మండలం, గంటవాని పల్లె గ్రామంలో శనివారము నీటి సంఘం ఎన్నికలు జరిగినవి. నీటి సంఘం ఎన్నికల్లో గంటల పల్లె గ్రామం నీటి సంఘం చైర్మన్ గా సింగంశెట్టి. కోటేశ్వరావును, వైస్ చైర్మన్ గాకోటపాటి. వెంకటరత్నం ను గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలుగుదేశం పార్టీ తరఫున చైర్మన్, వైట్ చైర్మన్ నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు. సుధాకర్ రెడ్డి నీ, కేతి. వెంకట మురళీకృష్ణ ను,శాలువాతో, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. సన్మానం చేసి స్వీటు తినిపించారు. అనంతరము చైర్మన్ సింగంశెట్టి. కోటేశ్వరావు ను, వైస్ చైర్మన్ కోటపాటి. వెంకటరత్నములను శాలువలతో, పూలమాలలతో ఘనంగా గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బట్టు. సుధాకర్ రెడ్డి, కేతి. వెంకట మురళీకృష్ణ, గుర్రాల. ప్రసాదు, శ్రీనివాస్ యాదవ్, కృష్ణయ్య, వలి సాహెబ్, పోలు రాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నీటి సంఘం చైర్మన్, వైస్ చైర్మన్, పదవులను టిడిపి ఏకగ్రీవంగా కైవసంచేసుకున్నారు

పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 14.

పెద్దదోర్నాల మండలంలో అన్ని గ్రామాలలోనీటి సంఘం ఎన్నికలు శనివారం జరిగాయి. చైర్మన్, వైస్ చైర్మన్ లను తెలుగుదేశం పార్టీ ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. వై చర్లపల్లి గ్రామంలో నీటి సంఘం చైర్మన్ – సొంటి. వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ – జు కుంట్ల. చిన్న దావీదు. గంటవాని పల్లె నీటి సంఘం చైర్మన్ –సింగంశెట్టి. కోటేశ్వరరావు. వైస్ చైర్మన్ – కోటపాటి.వెంకటరత్నం, యడవల్లి నీటి సంఘం చైర్మన్– కొండ. రమేష్, వైస్ చైర్మన్ –తెల్ల మేకల. కాశీ లక్ష్మయ్య,యడవల్లి 2,నీటి సంఘం చైర్మన్– దండ. రమణారెడ్డి, వైస్ చైర్మన్ – తంగిరాల. అశోక్ రెడ్డి, అయిన ముక్కుల నీటి సంఘం చైర్మన్ ూ బోళ్ల. బాలకృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ ూ పొందుగుల. కోటిరెడ్డి, కడప రాజు పల్లి నీటి సంఘం చైర్మన్ – వడ్డెంపుడి.చిన్న కాశయ్య, వైస్ చైర్మన్ ూ మందలపు. సుబ్బారెడ్డి, తిమ్మాపురం నీటి సంఘం చైర్మన్ మండ్ల. బాల రంగయ్య, వైస్ చైర్మన్ ూ పట్టాభి.రామాంజనేయులు, చిన్న గుడిపాడు నీటి సంఘం చైర్మన్ – వడ్డెల్లి.ఆవులయ్య, వైస్ చైర్మన్ ూ గొలమారు. పెద్ద య ల్లారెడ్డి, పెద్ద బొమ్మలాపురం నీటి సంఘం చైర్మన్ శయపు నేని. సుందయ్య, వైస్ చైర్మన్ – అమ్మిరెడ్డి. వెంకటేశ్వర్ రెడ్డి, లను తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఏకగ్రీవం గా కైమాసం చేసుకున్నారు.

# నేడే అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి



పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 14.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, దోర్నాల్లో నీ ప్రభుత్వ వైద్యశాలకు ఎదురుగా ఉన్న డివైడర్ పై వెలసిన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆదివారం మొగిలి. గుప్తా ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పిం చేందుకు అన్ని పార్టీల రాజకీయ నాయకులు, అధికారులు, విద్యార్థి విద్యార్థులు పాల్గొని పొట్టి శ్రీరాములు కు నివాళులర్పించాలని మొగిలి గుప్త పిలుపునిచ్చారు. కావున అందరు పాల్గొని వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనికోరారు.

# భారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

## అధ్యక్షులుగా పసుల శ్రవణ్, కార్యదర్శిగా తొర్తి శ్రీనివాస్





నీలగిరివార్త ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 14

భారత్ మజ్దూర్ సంఘ్ కరీంనగర్ జిల్లా నూతన కార్య వర్గాన్ని ఎన్నుకున్నారు. శనివారం రోజున బిఎమ్ఎస్ కరీంనగర్ జిల్లా కార్యాలయంలో ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు కలాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో అసంఘటిత రంగ కార్మికుల సంఖ్య అధికంగా ఉంటుందని, ప్రతి కార్మికునికి బిఎంఎస్ నాయకులు అండగా ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. అనంతరం ప్రస్తుత జిల్లా కార్యవర్గంను రద్దు చేస్తూ, నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లాఅధ్యక్షులు పసుల శ్రవణ్ ,ఉపాధ్యక్షులుగా నోముల ప్రసాద్ ,గోవిందుల సతీష్, నక్క అరుణ్ కుమార్, ఎం రమణయ్య , జిల్లా కార్యదర్శిగా తొర్తి శ్రీనివాస్ , సహాయ కార్యదర్శులుగా రామాంజనేయులు, దేవరనేని మహేందర్ రావు, తాటికొండ తిరుపతి ,కర్ణకంటి సత్యం ,కోశాధికారిగా పోతరవేణ కుమార్ యాదవ్ ,కార్యాలయ కార్యదర్శిగా మాడిశెట్టి సునీల్ కార్యవర్గసభ్యులుగా టి శివ రామ కృష్ణ, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ లతో నూతన కమిటీ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బిఎంఎస్ జాతీయ కార్యవర్గ సభ్యుడు సుధీర్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్, బీడీ మజ్దూర్ మహా సంఘ్ రాష్ట్ర కార్యదర్శి సిపివేరు కిష్టయ్య, బీడీ మజ్దూర్ మహా సంఘ్ జిల్లా కార్యదర్శి రేణికుంట శంకర్, కంది కొండాల్ రెడ్డి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# 29న రవీంద్రభారతిలో రాష్ట్రస్థాయి బ్రాహ్మణ మహా సమ్మేళనం

## బ్రాహ్మణ బంధువులంతా అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయండి

## అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ సంయుక్త కార్యదర్శి సీతారామయ్య



రంగారెడ్డి జిల్లాప్రతినిధి , నీలగిరివార్త

29వ తేదీన రవీంద్ర భారతి వేదికగా జరగనున్న బ్రాహ్మణ మహాసమ్మేళనాన్ని జయప్రదం చేయాలని అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ సంయుక్త కార్యదర్శి సీతారామయ్య కోరారు . ఇట్టి కార్యక్రమం ఆ బా పఅధ్యక్షులు సుశీల్ కుమార్ , జనరల్ సెక్రటరీ డాక్టర్ వింజమూరు సుధాకర్ గార్ల ఆదేశానుసారం శనివారం ఉదయం బండ్లగూడలోని సహబావన రాజీవ్ గృహకల్ప లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈనెల 29వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనే ఈ కార్యక్రమంలో ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రభుత్వ సలహాదారుఆర్కర వేణుగోపాల్ కోట నీలిమ హాజరవుతారని తెలంగాణవ్యాప్తంగా ఉన్న బ్రాహ్మణ బంధువులంతా ఈ కార్యక్రమానికి హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మన సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని ఆయన కోరారు .ఇంకా ఈ సమావేశంలో పాల్గొన్న బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు మాట్లాడుతూ మన సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లేందుకు ఈ సమావేశం దోహదం చేస్తుందని అన్నారు. ఇంకా కార్యక్రమంలో తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవులపల్లిరంగారావు,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి లక్ష్మీనరసింహ రావు,రాష్ట్రకోశాధికారిమంత్రిసునీల్, పి కోటేశ్వరరావు, కే విజయకుమార్ ఆర్ లలితాపద్మజ, ఎంగురురాజా, ఊరె ప్రసాదరావు ,చంటి శివకుమార్ పేటసీతరామారావు,దేవులపల్లి బాలచందర్ శర్మ, గంప రామ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# మాయమై పోతున్నదమ్మా మనిషి అన్నవాడు, ధనమే ధ్యేయం అంటున్న లోకం తీరు

## నీతికి నిజాయితీ విలువే లేకుంటే మనిషి మనుగడే దుర్భరం

### సురుగురు రఘుమారెడ్డి

నీలగిరివార్త ప్రత్యేకం

కూటి కోసం కోటి విద్యలు. మనిషి బ్రతకాలంటే తిండి కావాలి. తిండి కావాలంటే డబ్బులు కావాలి. డబ్బులు కావాలంటే పని ఉండాలి. పని ఉండాలంటే ఎవరైనా పని కల్పించాలి. నేడు మనదేశంలో కోట్లకోసం పరుగు పెట్టె ధ్యాస కొందరిదైతే కూటికోసం పాటుపడే ద్యాస మరికొందరిది. కాసుల స్టార్ మయాలో పడి మానవత్వ విలువలు కనుమరుగైపోతున్నాయి. స్టార్ సంపాదన మీద ఉన్న ధ్యాస మానవత్వం మీద లేదు. పొరుగువాడికి మేలు చేయడం అన్నది మనిషి నానాటికి మరిచిపోతున్న రోజులివి. మానవత్వ విలువలను ఏమాత్రం పట్టించుకోని సమాజం తయారవు తోంది. నాగరికత వైపు అడుగులు వేస్తున్నాం.. సైన్సులో ఎంతో చెకు ప్రగతి సాధించాం అని చెప్పుకుంటున్న మనిషి మనిషిగా ఉండటం ఆషన్ మాత్రం మరిచిపోతున్నారని సమాజ సేవకుడు రఘుమారెడ్డి అన్నారు. సమాజంలో విలువలు అత్యంత ముఖ్యం. నేటి విద్యావిధానంలో సైన్సు, లెక్కలకు మాత్రమే ప్రాధాన్యం ఇస్తూ వీటిని విస్మరిస్తున్నారు. శాస్త్ర, ఘ సాంకేతిక, వెద్య, న్యాయ తదితర వృత్తి నిపుణుల్లో అనుకున్నంతగా అభివృద్ధి చెందలేదన్నది నిష్ఠుర సత్యం. ఒక శాస్త్రవేత్త వైద్య నిపుణుడు, ఇంజినీరు తమ విజ్ఞానాన్ని మనవత్వ విలువలను సమ్మిళితం చేసి ప్రజల అవసరాలకు అనుగుణంగా నూతన ఆవిష్కరణలకు ప్రాణం పోయాలి. అప్పుడే సమాజం సజీవంగా ఉ టుంది. దురదృష్టవశాత్తు నేటి విద్యావిధానంలో అలాంటి అంశాలకు ఇది. ప్రాధాన్యం లేక పోవడంతో పవిత్రమైన వృత్తులూ వ్యాపారాల్లా విగిలిపోతున్నాయి. మనుషులకు ముందుగా మానవత్వం అవసరం. ఆ పైనే నైతిక విలువలు. నేడు ఎక్కువమంది నైతిక విలువలు దోనే పన్నట్లు నటిస్తున్నారు. వారిలో మానవత్వం మచ్చుకైనా కనిపించదు. మనుషుల్లో మానవత్వం పెరిగితే లోకం ఆనందంగా వుంటుంది. సామాజిక విలువలు ఉన్న మనిషిని. వ్యక్తిత్వన్ని గుర్తించేవారు కరువైతున్నారు. మనిషిలో ఎంత గొప్ప గుణం ఉన్న పట్టించుకునేవారే కరువయ్యారు. ఇంట్లో కుటుంబ సభ్యులు కూడా డబ్బు సంపాదన పది చిన్న, పెద్ద అన్న భావన కూడా మరచిపోతున్నారు. మానవత విలువలు గౌరవించే రోజులు మరరాబడి సక్రమమా, అక్రమమా అనేదికాదు. డబ్బే ప్రధానం ఆక్రమంలోనే ప్రభుత్వ కార్యాలయంలో అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోయింది. కరుడుగట్టిన ఉద్యమాలు, సిద్ధాంతాలు సహితం డబ్బు ముందు నీరుగార్చాయి. డబ్బులున్న వ్యక్తులే అవినీతిని పెంచి పోషిస్తున్నారు. తమకు కావలసిన పనులకై ప్రభుత్వ యంత్రాంగానికి డబ్బు ఎరవేసి వసులు చేయించుకుంటున్నారు. అర్హత కలిగి నిజాయితీగా తనకు పని కావాలని అధికారుల దగ్గరకు వెళ్తే రకరకాల సాకులతో రోజుల తరబడి తిప్పించుకుంటూ ఆత్మస్థైర్యం కోల్పోయి కృంగిపోయేటట్లు జరుగుతున్న సంఘటనలు అనేకం. ఈక్రమంలో సమాజంలో డబ్బున్న వాళ్ళు రోజురోజుకి ఎదుగుతున్నారు. పేదవాళ్ళు దినదినం దారిద్ర్యం వైపు నెట్టబడుతున్నారు. పేద, ధనిక తారతమ్యం పోయేదెప్పుడు. విలువలు కలిగిన సమాజం కనిపించే అవకాశాలు ఉన్నాయా? అనే ప్రశ్న సగటు మనిషిని వేదిస్తుంది. "మాయమై పోతున్నాడమ్మా మనిషన్న వాడు మచ్చుకైనా లేడు చూడు మానవత్వం ఉన్నవాడు నూటికో కోటికో ఒక్కడే ఒక్కడు యాడ ఉన్నడో కానీ కంటికి కానరాడు" అనే సినీగేయ రచయిత ఆవేదన ప్రస్తుత సమాజంలో ప్రస్ఫుటిస్తుంది. పేద, ధనికుల జీవితాలలో ప్రేమానురాగాలు, బందాలు, అనుబందాలు సహితం డబ్బుకే దాసోహం అంటున్నాయి. నేటి సమాజం డబ్బువైపు పరుగెడు తూ, కాసలకు తప్ప దేనికి ప్రాధాన్యత ఇవ్వడంలేదు. ఇది జగమెరిగిన నగ్నసత్యం. మానవీయ విలువలు, ఉన్నతమైన భావాలున్న వ్యక్తికి గుర్తింపు లేదు. ధనం మూలం మితం జగత్ అనే నానుడి వర్ధిల్లుతు %శీ%ది. ఎంత పెద్ద నేర చరిత్ర కలిగిన, కనీస నైతిక విలువలు లేకున్నా డబ్బు ఉంటే చాలు వాళ్ళకు ఇచ్చే గౌరవం, గుర్తింపు వర్ణనాతీతంగా ఉంటుంది. ప్రభుత్వ, ప్రైవేటు రంగాలే కాకుండా నేటి యాంత్రిక జీవన విధానంలో ఎంతటి ప్రతిభా వంతుడినైనా డబ్బు లేకుంటే అనార్హుడు, అసమర్థుడిగా చూస్తుంది. ఇదే నేటి డబ్బుల మాయమైన యుగం. ప్రతిరోజూ ఏ పని చేసినా కాలగమణ చక్రంతో పాటూ సంపాదనలో పోటీపడుతున్నారు. భిక్షాటన చేసే వారి నుంచి దేశస్థాయిలో పలుకుబడి ఉన్న వ్యక్తులు, నాయకులు, రాజకీయాలను



సహితం డబ్బు శాషిస్తుంది. సమాజంలో మానవ విలువలు పూర్తిగా అడుగంటిపోయాయి. సిద్ధాంతాలు, కట్టుబాట్లు, ఆచారాలు డబ్బున్న వారు చేయి ఎటు తిప్పితే అనే శాసనాలుగా మారుతున్నాయి. డబ్బు వెంట పరిగెత్తే సమాజంలో మోసాలు, హత్యలు, దోపిడీలు, దొంగతనాలు, వ్యభిచారం అనేకరకాల సైబర్ నేరాలకు మూలం అవుతున్నాయి అని తెలుస్తుంది. నాలుగైదు దశాబ్దాలకు పూర్వం మానవుడు పుట్టి అతను బ్రతికి ఉన్నంత కాలం కడుపు నిండా తిండి, కట్టుకోడానికి బట్ట, ఉండడానికి నీడ ఉంటే చాలు, తన జన్మ ధన్యమైందని తృప్తి చెందేవారు. ప్రస్తుత రోజుల్లో ఎంత సంపాదించినా అసంతృప్తి నిట్టూర్పులే ప్రధానంగా వినిపిస్తుంటాయి. నేటి రోజుల్లో భోగభాగ్యాలకోసం పోటీపడుతూ, ఖర్చుతో కూడుకునే తిండి, త్రాగుడు, ఖరీదైన బట్టలు, ఆభరణాలు, అందమైన ఇల్లు, పూల పాన్పులు, చల్లటి ఏసీ గాలులు అవసరాల కోసం ఆధునిక మానవులు జీవితాంతం పోరాటం చేస్తు న్నారు. ఎంత దొరికితే అంత డబ్బు సంపాదన మీద ధ్యాస ఆ డబ్బు సంపాదనలో సాటి మానవుడిని పట్టించుకోకుండా అన్ని రకాలుగా బిలి చేస్తూ ధనికులను. ధనవంతులుగా, పేదలను, నిరుపేదలుగా మార్చి నేటి పోటీ ప్రపంచం తీరుకు సామాన్యులే బలి పశువులుగా మిగులుతున్నారు. మబ్బున్న వారి ఇంట్లో అశుభకార్యాలు శుభప్రదంగా గౌరవిస్తుంటారు. వేదింటి వారి ఇంట్లో శుభకార్యానికి ప్రాధాన్యత లేని వ్యవస్థ, పర్యావరణాన్ని దెబ్బతీస్తూ ప్రకృతి వనరుల దోపిడీ డబ్బున్న వ్యక్తులే తమ పలుకుబడులతో వ్యవస్థను దెబ్బతీస్తున్నారు, డబ్బు నేటి రోజుల్లో పదవులకు అధికార పాలనను శాసిస్తుంది. డబ్బు చుట్టూ తిరిగే యుగంలో ఎందరో ఆభాగ్యులు జీవన పోరాటం సాగించలేక చతికిల బడిపోయిన రోజులివి. మఠాధిపతులు, పీఠాద్రి, పతులు, సహితం డబ్బున్న వారిని చేరదీస్తుంటారు. ప్రకృతి జీవరాశికి మూలమైన దేవుడు కూడా డబ్బున్నవారిని కరుణిస్తాడని పూజారుల తీరును వ్యక్తం చేస్తుంది. పలుకుబడి, డబ్బులున్న వ్యక్తులకు దేవుడి సన్నిధిలో గౌరవ మర్యాదలు కల్పిస్తుంటారు. ధనవంతులు పూజలు చేస్తే పురోహితులు ఆశీర్వదించడానికి పోటీపడుతారు. సామాన్యునికి దైవదర్శనం, మొక్కు చెల్లించుకునే భాగ్యం కూడా నోచుకోలేని దౌర్భాగ్యంతో దిగులు చెందుతున్నారు. ఇలాపోతే ఇంకొంతకాలానికి డబ్బు ధ్యాన, వ్యామోహం డబ్బుచుట్టూ పరిగెత్తే బందాలు, భాంధవ్యాలు వ్యవస్థ వినాశనం వైపు పరిగెత్తిస్తుంది. బావివ్యవస్థ మానవ జాతి మనుగడకు అక్రమ డబ్బు సంపాదనే ముప్పు అని మేధావులు ఆవేదనకు లోనవుతున్నారు. పేదల అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రఘు అన్నారు. ప్రస్తుత రోజుల్లో నైతిక విలువలను పూర్తిగా వదిలేస్తు డబ్బు వెంట పరుగెత్తున్నారు. మనుషుల్లో సహజంగా వుండే మానవ త్వపు విలువలను డబ్బు నాశనం చేస్తుంది. నైతిక విలువలు లేకుంటే ఈ లోకంలో మనిషికి, పశువుకి తేడా వుండదు. ఇక్కడ నైతిక విలువలు వదిలేయడు లేదు మానవత్వాన్ని వదులుకోవడం జరిగిం ది మానవత్వం వుంటే విలువలు వాటంతట అవే వస్తాయి. కాబట్టి కావాల్సింది మానవత్వం వుంటే నైతిక విలువలు గురించి విడిగా ఆలోచించ నక్కరలేదు. ఎవరైనా ఒకరు నైతిక విలువలను పాటిస్తుంటే వారిని అనుసరించేందుకు ఎక్కువమంది వుండరు, మనుషులకు ముందుగా మానవత్వం అవసరం. ఆ పైనే నైతిక విలువలు, నేడు ఎక్కువమంది నైతిక విలువలు వున్నట్లు నటిస్తున్నారు. వారిలో మానవత్వం మచ్చుకైనా కనిపించదు.

# రాజన్న కోడెలకు రక్షణ లేదా?

## ఆందోళన వ్యక్తం చేసిన భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలి

## నందనం కృపాకర్



నీలగిరివార్త హైదరాబాద్,డిసెంబర్ 14

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి చెందిన కోడెలు అంగట్లో సరుకుగా మారడం పట్ల భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ ఆందోళన వ్యక్తం చేసింది. భక్తులు రాజన్నకు సమర్పించిన కోడెల విక్రయాలకు సంబంధించి ఇటీవల వెలుగులోకి వచ్చిన వార్తల పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ అంశంపై సమగ్ర విచారణ జరగాల్సి ఉందని, బాధ్యులైన సిబ్బంది, అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్వాభిమాన్ ట్రస్ట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నందనం కృపాకర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.శ్రీ రాజరాజేశ్వర మందిర గోశాలలో గోమాతకు రక్షణ లేదనే విషయాలను ఇటీవల జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్, వరంగల్ జిల్లా గీసుకొండలో బయటపడ్డ ఉదంతాలు బహిర్గతం చేశాయని ఆయన అన్నారు. ఈ సంఘటనలు రాజన్న భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయని అన్నారు.భక్తులు ఎంతో భక్తితో దేవాలయానికి ముడుపుగా చెల్లించిన గోమాతల రక్షణ బాధ్యత నిస్సందేహంగా ఆలయ అధికారులదే అని అన్నారు.

ఆలయ గోశాలలోని గోవులకే రక్షణ లేకపోతే వాటికి ఎక్కడ రక్షణ ఉంటుందని ప్రశ్నించారు.జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్, వరంగల్ జిల్లా గీసుకొండ ప్రాంతాలలో గోశాల నిర్వాహకుల పేరిట కొందరు నకిలీ వ్యక్తులు రాజన్న ఆలయ గోవులను తీసుకువెళ్లి విక్రయిస్తూ పట్టుపడ్డ ఉదంతాలపై సంబంధిత పోలీస్ స్టేషన్లో కేసులు నమోదైన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రాజన్న ఆలయ గోవుల విక్రయాలపై ప్రతిస్పందించి ఇందుకు కారణమైన దేవాలయ అధికారులపై తగుచర్యలను తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు. రాజన్న ఆలయ గోశాల ప్రాంగణాన్ని విస్తరించి, గోవులను రక్షించడానికి కావలసిన ఏర్పాట్లను చేపట్టాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. భక్తుల మనోభావాలను కించపరిచే ఎటువంటి చర్యలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూడాలని ఆయన దేవాలయ సిబ్బందికి ,ప్రభుత్వానికి, సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ యంత్రాంగానికి విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలోని అనేక దేవాలయాల అధీనంలోఉన్న గోవులను సంరక్షించి, మెజారిటీ ప్రజల విశ్వాసాన్ని పొందడానికి వెంటనే కార్యాచరణను ప్రకటించాలని డిమాండ్ చేశారు.

## కొత్త హెల్త్ డైట్ మెనూ ప్రారంభించిన అధికారులు

- విద్యార్థులు లక్ష సాధన కోసం పాటు పడాలి.
- చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ సత్యనారాయణ రెడ్డి.
- విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన భోజనం అందించాలి
- తహసిల్దార్ జగత్ సింగ్.





ఎల్కతుర్తి మండలం నీలగిరి వార్త ప్రతినిధి

ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో శనివారం రోజున విద్యార్థుల తల్లిదండ్రులు అధ్యాపకులు పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ%శ% విద్యార్థులకు అందించబోయేటువంటి కొత్త హెల్త్ డైట్ మెనూ నీ ప్రారంభించడానికి ముఖ్యఅతిథిగా హాజరైన చీఫ్ ప్లానింగ్ అధికారి సత్యనారాయణ రెడ్డి తో పాటు స్థానిక తహసిల్దార్ జగత్ సింగ్ మరియుపాఠశాల ప్రిన్సిపల్ హేమలత ఆధ్వర్యంలో ప్రారంభించారు ఈ సందర్భంగా అధికారి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదవాలని లక్ష్యసాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని అన్నారు. తహసిల్దార్ జగత్ సింగ్ మాట్లాడుతూ హాస్టల్లో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు మెరుగైన విద్య అందించినట్లయితే విద్యావంతులుగా ఎదుగుతారని టీచర్లుగా డాక్టర్లుగా కావాలనే లక్ష్యాలను ఎన్నుకోవాలని వాటితో శరీర దృఢత్వం కోసం ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థినీలు క్రీడాలలో కల్చర్ యాక్టివిటీస్ లలో ముందు ఉండాలని అన్నారు హెల్త్ డైట్ మెనూ ప్రారంభోత్సవ కార్యక్రమంలో విద్యార్థులు ఆటపాటలతో జానపద కళాకారులుగా వివిధ డ్యాన్స్ లలో నైపుణ్యతను ప్రదర్శించారు విద్యతో పాటుగా కోకో కరాటే పోటీలలో మెడల్స్ గురుకుల పాఠశాలకు తీసుకురావడం ఆనందదాయకమని పిల్లతల్లిదండ్రులు అన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కు ఫిజికల్ డైరెక్టర్ తో పాటు గెస్ట్ లకు శాలువాలతో విద్యార్థినిలు చిరు సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో చిప్ ప్లానింగ్ ఆఫీసర్ సత్యనారాయణ రెడ్డి తో పాటు తహసిల్దార్ జగత్ సింగ్ ప్రిన్సిపాల్ హేమలత పేరెంట్స్ కమిటీ చైర్మన్ సాతురి కిష్టయ్య వైస్ చైర్మన్ రవీందర్ అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థునీలు పాల్గొన్నారు.

## పాఠశాలలో విద్యార్థులకు కామన్ డైట్ మెనూ చార్జీల పెంపుదల

భీమదేవరపల్లి మండలం నీలగిరి వార్త న్యూస్:

తెలంగాణ ప్రభుత్వం ఆశ్రమ పాఠశాల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన బోజనం అందించే లక్ష్యంగా కామన్ డైట్ మేను చార్జీలను పెంచిందని తెలంగాణ ఆశ్రమ పాఠశాలల సొసైటీ రాష్ట్ర ఉప సంచాలకులు శ్రీమతి సునయన చౌహాన్ తెలిపారు. వంగర గ్రామంలో శనివారంనాడు డా.పి.వి.రంగా రావు ఆశ్రమ పాఠశాల/కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కామన్ డైట్ మేను ప్రారంభ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రభుత్వం ఎనమిది సంవత్సరాల తరువాత డైట్ చార్జీలు నలబై శాతం పెంచడం వల్ల విద్యార్థులకు భోజన తదితర అంశాలలో వెసులుబాటు కల్గుతుందన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాలు తల్లిదండ్రుదుల సమక్షములో పండుగ వాతావరణాన్ని తలపించే విధంగా ఈ కార్యక్రమ ఏర్పాటు జరిందన్నారు.పి.వి.స్వస్థలం వంగరలో ఈ కార్యక్రమంలో పాల్గొనడం పట్ల సునయన చౌహాన్ ఆనందం వ్యక్తం చేశారు.సభాధ్యక్షులు డా.రంగారావు ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అఫ్రీన్ సుల్తానా ఎనమిది సంవత్సరాల తరువాత తల్లిదండ్రులు విజ్ఞప్తి మేర నలబై శాతం డైట్ చార్జీలను తరగతుల. వారిగా పెంచారని 3నుండి ఏడు తరగతులకు 1330,ఎమనిది నుండి పదోతరగతి వరకు 1540 ,ఇంటర్ నుండి పిజి వరకు 2100 వరకు పెంచడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా కాస్మెటిక్ చార్జీలను పదహారు సంవత్సరాల తరువాత 200% పెంచినట్లు తెలిపారు.సీనియర్ జర్నలిస్టు,తెలంగాణ యల్పీజి డీలర్ల



సంఘం అధికార ప్రతినిధి పి.వి.మదన్ మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వం డైట్ చార్జీలతో పాటు కాస్మెటిక్ చార్జీలు పెంచడం పండుగ వాతావరణంలో లాంచింగ్ కార్యక్రమాలు నిర్వహించడం ప్రభత్వానకి పేద విద్యార్థులపై మమకారం తెలియ చేస్తుంది.దీనికి ప్రతిసంవత్సరం 470 కోట్లు ఖర్చు చేయడం ద్వారా ఎనమిది లక్షలమంది విద్యార్థులకు లబ్ది చేకూరుతుందని తెలిపారు.అదే విధంగా గ్యాస్ ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా వుండాలని గ్యాస్ లీకేజి గమనిస్తే 1906 టోల్ ఫ్రీ నంబరు వాడాలని,కిచెన్ ప్లాట్ ఫాం వుండాలని.సురక్ష రబ్బరు ట్యూబ్ వాడాలని కాలపరిమితి ఐదు సంవత్సరాలని ,కాలం చెల్లిన రబ్బరు ట్యూబ్ విధిగా మార్చాలని తల్లిదండ్రులకు విద్యార్థులకు సూచించారు ..ఈ సందర్భంగా "మన వంటగది మన భద్రత "అనే అంశంపై రూపొందించిన చేతి



ప్రతులు స్టిక్కర్ లను ఆవిష్కరించిపంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి పద్మ,ఏటిపి భార్గవి ,హేమలత చేర్మన్ ఏపిపిసి, విఏఓ రజిత,పాఠశాల మానేజ్మెంట్ కమిటి పూర్వ అధ్యక్షులు ఆనుపురం రమేశ్,శ్రీ రామోజు మొండయ్య,అంబుజా గ్యాస్ మేనేజర్ దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మతో భోజనాలు కార్యక్రమం ఏర్పాటు చేసారు.వచ్చిన అతిథులు బోజన రుచులలపై ఆరా తీయగా సంత్రుప్తి వ్యక్తం చేస్తు జవాబునిచ్చారు.

## చేనేత ఎగ్జిబిషన్,చేనేత హస్తకళ వస్త్రాలు ప్రదర్శన అమ్మకాలపై బంపర్ ఆఫర్







నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:డిసెంబర్ 14:

మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలోని జీకేఆర్ గార్డెన్లో క్రిస్మస్ పండుగ సందర్భంగా బంపర్ ఆఫర్ ఈనెల 20 వ తేదీ వరకు అతి తక్కువ ధరలకు చేనేత హస్తకళ హ్యాండ్లూమ్, హ్యాండీక్రాఫ్ట్ , చేనేత వస్త్రంలు,హస్తకళలు అతి తక్కువ ధరలకు అమ్మబడునని చేనేత హస్తకళ మేనేజర్ పవన్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడ దొరకని చేనేత వస్త్రములు మా షాపింగ్ మాల్ లో దొరుకునని ఆయన అన్నారు. గద్వాల్ శారీస్, బెంగాలీ, చెందేరి,ఢిల్లీ,ప్రొద్దు టూరు, మంగళగిరి,కలంకారి శారీస్,డ్రెస్ మెటీరియల్స్,బెడ్ షీట్స్,లుంగీలు, పొందూరు శారీస్, పోచంపల్లి బెడ్ షీట్స్,పట్టు సారీస్, బెనారస్ కోటా శారీస్,ఢిల్లీ కట్ వర్క్, బాంబే రెడ్మేట్స్,లాంటి చేనేత వస్త్రములు అతి తక్కువ ధరలో అమ్మబడునని ఆయన తెలిపారు. అలాగే (హస్తకళలు) కొండపల్లి, ఏటికొప్పాక బొమ్మలు, హైదరాబాదు నుండి ముత్యాలు ఖాదీ, గ్రామోద్యోగ, ఆయుర్వేద ఔషధాలు,లెదర్ బ్యాగులు,జ్యూట్ బ్యాగులు, మైసూర్ రోజ్ వుడ్ ప్యానల్స్, షరాన్ పూర్ వుడెన్ లాకర్స్, బ్లాక్ మెటల్,బ్రాస్,వైట్ మెటల్స్,ఎన్నో మరెన్నో రకరకాల పట్టు చేనేత హస్తకళ వస్తువులు చాలా అతి తక్కువ ధరకే మావద్ద లభించును అని మేనేజర్ పవన్ కుమార్ తెలిపారు.ఇలాంటి చేనేత హస్తకళ తయారు చేసిన వస్తువులు ఎక్కడ కూడా దొరకవు అని ఆయన అన్నారు.

## స్వాములకు అన్నదానం

నీలగిరి వార్త, సూర్యాపేట:-



జిల్లా కేంద్రంలోని శబరినగర్ లోని శ్రీధర్మశాస్తా అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో అన్ని మాలాధారణ స్వాములకు నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగి ఎస్-ఎస్ఆర్ ప్రసాద్తో పాటు కుటుంబ సభ్యులు పాల్గొని గణపతి, సుబ్రమణ్య స్వామి, హరిహరపుత్ర అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్పస్వామికి మహానైవేద్యం సమర్పించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ఆధ్యాత్మీకతను అలవర్చుకోవాలని చెప్పారు. అనంతరం ఆయన తల్లిదండ్రులు క్రీ.శే సోమగాని రమణయ్య-కమలమ్మల జ్ఞాపకార్థం అన్నదాన సేవా కమిటీకి ఆర్థిక సాయం చేశారు. కమిటీ సభ్యులు ఎస్ఎస్ఆర్ ప్రసాద్ ను పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అన్నదాన సేవా సమితి నిర్వహకులు ఎర్రంశెట్టి ఉపేందర్, వెంపటి పురుషోత్తం, తోట నరసయ్య, అంతటి విజయ్, రాచకొండ కృష్ణ, గొట్టిపర్తి శ్రీకాంత్, మేరెడ్డి ప్రకాష్, మైలారిశెట్టి కృష్ణ, చెంచల లక్ష్మణ్, గుగులోతు వీరన్న నాయక్ ,కందికట్ల రమేష్ రత్నజ పాల్గొన్నారు.

## ఇందిరమ్మా కమిటీలను వెంటనే రద్దు చెయ్యాలి

**పార్టీలకతీతంగా పేదలకు ఇందిరమ్మ ఇళ్లను అందించాలి**

**కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి ఇళ్లను మాయం చేసిన మాజీ ముఖ్యమంత్రి**

**భారతీయ జనతా పార్టీ భీమదేవరపల్లి మండల అధ్యక్షులు పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ డిమాండ్**



భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్ :

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో పైడిపల్లి పృథ్వీరాజ్ గౌడ్ శనివారం రోజున ప్రజల యొక్క సంక్షేమ పథకాల గురించి పేదలకు అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా తీసుకున్నా ఇందిరమ్మా ఇల్లు. పార్టీల కతీతంగా నిష్పక్షపాతంగా అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు అందాలంటూ డిమాండ్ చేశారు భీమదేవరపల్లి మండలంలో అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందాలని గత ప్రభుత్వ హయాంలో కేంద్ర ప్రభుత్వం ఆవాస్ యోజన పథకంలో బాగంగా తెలంగాణకు 2 లక్షల ఇళ్లను మంజూరు చేయగా కనీసం బి.ఆర్.ఎస్ రాష్ట్ర ప్రభుత్వం వాటి ఊసే తీయలేదంటూ,ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ప్రజా పరిపాలన ప్రభుత్వం అంటూ చెప్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులారా ఇప్పుడైనా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఆవాస్ యోజన పథకం ఇళ్లను ఇందిరమ్మ ఇళ్లగా చెప్పుకుంటున్నారు. ఇందిరమ్మ ఇల్లు అర్హులందరికీ ఇస్తామని ప్రకటించారు కానీ ఇందిరమ్మ ఇళ్ల కమిటీ అంటూ ఏర్పాటు చేసినటువంటి పరిస్థితుల్లో పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి పేదవారికి ఇల్లు అందేనా లేదా కలగానే మిగులుతుందా. అంటూ వాపోయారు. ఇప్పటికైనా ఇందిరమ్మ ఇళ్ల కమిటీలను రద్దు చేసి ప్రభుత్వ అధికారుల ఆధీనంలోనే అర్హులైన పేదలను గుర్తించి ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందేలా చూడాలని భీమదేవరపల్లి భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పృథ్వీరాజ్ డిమాండ్ చేశారు.

## నిరుపేద కుటుంబాలకు చేయూత ఆర్థిక సహాయం అందజేత

**యువసేన లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్**





నీలగిరి వార్త న్యూస్ :

హవేలీ ఘనపూర్ మండలం చౌట్లపల్లి గ్రామానికి చెందిన మంద లక్ష్మి పోచయ్య కూతురు మీనా వివాహానికి యువసేన లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ పుస్తె మట్టెలు అందజేయడం జరిగింది.ఈ వివాహానికి పుస్తె మట్టెలు అందజేసిన లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ కు కుటుంబ సభ్యులు,గ్రామ నాయకులు, యువకులు ,గ్రామ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఇదే గ్రామానికి చెందిన మామిళ్ళ బాలమణి అర్జున్ రెండవ కుమారుడు కృష్ణ ఇంట్లోని ఆర్థిక పరిస్థితుల కారణంగా చనిపోవడం జరిగిందని తెలియగానే వారి ఇంటికి వెళ్లి చనిపోయిన కృష్ణ భార్యకు 5000/-వేల రూపాయలు చేయూత ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చనిపోయిన కృష్ణ తల్లిదండ్రులకు భార్య పిల్లలకు నేను ఎల్లవేళలా అందుబాటులో ఉండి మీకు నా ద్వారా ఏదైనా సహాయం చేస్తానని ఆయన తెలిపారు. మీరు అధైర్య పడకుండా సంతోషంగా ఉండాలని వారికి ధైర్య సలహాలు,సూచనలు చెప్పారు.అనంతరం మెదక్ మండలం తిమ్మానగర్ గ్రామంలో వారం రోజుల క్రితం అనారోగ్యంతో చింతకింది సురేష్ అనే యువకుడు మరణించిన విషయం తెలుసుకున్న లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ వారి గ్రామంలోని ఇంటికి వెళ్లి చనిపోయిన సురేష్ తల్లి దండ్రులకు 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.మీ కుటుంబానికి నేను ఎల్లవేళలా భరోసాగా ఉంటానని యువ నాయకులు, గ్రామ పెద్దల సమక్షంలో వారి కుటుంబానికి ధైర్య సహాయం చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో హవేలీ ఘనపూర్ మండలం మాజీ సర్పంచ్ నోముల శ్రీకాంత్, మూగ లక్ష్మయ్య,స్వరూప, సురేష్ నాయక్, దుర్గేష్, నవీన్,విట్టల్,రాజ్ కుమార్, నాగరాజు, బిక్షపతి, ఆంజ నేయులు,శివ,సాయిలు, రమేష్, శంకర్, రాములు, సత్యం,పోచయ్య,సీతా రాములు తోపాటు యువ నాయకులు,కార్యకర్తలు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కెజివిబి ఇమాంపేట స్కూల్ ప్రహారీ గోడ నిర్మాణం

**శంకుస్థాపన చేసిన టూరిజం డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి**

నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట మండలం ఇమాంపేట లోని కస్తూర్బా గాంధీ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల లో స్ప్రెడ్ ఇండియా మరియు సువెన్ ఫార్మా సహకారంతో కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటి ద్వారా ఏడు లక్షల రూపాయల వ్యయంతో జరిగే ప్రహారీ గోడ, ప్లే గ్రౌండ్ నిర్మాణానికి రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి శనివారం నాడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్ప్రెడ్ ఇండియా ద్వారా ఇమాంపేట కస్తూరిబా పాఠశాల విద్యార్దినులకు తమ స్వంత ఖర్చులతో పది లక్షల రూపాయల వ్యయంతో పరుపులను అందించామని అన్నారు. స్కూల్ బిల్డింగ్ ప్రహారీ గోడ, ప్లే గ్రౌండ్ నిర్మాణానికి సహకరించిన సువెన్ ఫార్మా యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. పాఠశాల నందు అదనపు



గదుల నిర్మాణం కోసం ఎస్టిమేషన్ రూపొందించి, అనుమతి కోసం ప్రభుత్వానికి పంపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు షఫి వుల్లా, వెలుగు వెంకన్న, ఎడ్ల గంగా భవాని, నాయకులు ముదిరెడ్డి రమణా రెడ్డి, గట్టు శ్రీనివాస్, జ్యోతి కరుణాకర్, రమేష్ నాయుడు, డాక్టర్ రామ్మూర్తి యాదవ్, కుంచం అంజయ్య, ధర్మా నాయక్, వల్దాసు దేవేందర్, నిమ్మల వెంకన్న, ఫరూక్, బైరబోయిన శ్రీనివాస్, విద్యాశాఖ సమగ్ర శిక్ష అధికారి పూలన్, స్కూల్ స్పెషల్ ఆఫీసర్ నారాయణమ్మ, సువెన్ ఫార్మా ప్రతినిధులు పాల్గొన్నారు.

## హయత్ నగర్ ఠాణాలో 149 కేసులు పరిష్కారం

హయత్ నగర్ నీలగిరి వార్త (డిసెంబర్ 14):



చాలా కాలంగా కోర్టులో పెండింగ్లో ఉన్న కేసుల పరిష్కరించేందుకు జాతీయ లోక్ అదాలత్ ఎంతో దోహద పడతాయని హయత్ నగర్ ఠాణా హౌస్ అధికారి పి.నాగరాజు గౌడ్ అన్నారు. శనివారం లోక్ అదాలత్ తో ఠాణా పరిధిలోని కేసులు నేరం ఒప్పు కొన్నవి 103, ఇద్దరు కక్షిదారులు రాజీపడినవి 46, మొత్తం 149 కేసులు పరిష్కారమైనవి అని సిఐ నాగరాజు గౌడ్ తెలిపారు.

## అంగరంగ వైభవంగా దత్తాత్రేయ జయంతి ఉత్సవాలు



నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్

స్థానిక సాయిబాబా మందిరం నందు షిరిడి సాయి సమాజం ఆధ్వర్యంలో దత్త జయంతిని పురస్కరించుకొని శనివారం శ్రీ సాయిబాబా వారిని మరియు దత్తాత్రేయ స్వామి వారిని అంగరంగ వైభవంగా శోభాయ మానంగా భక్తుల భజనలచే కోలాటంలచే ఏడు గుర్రాల రథంపై ఊరేగింపుగా నగరపురవీధులలో శోభాయాత్ర నిర్వహించి ఇంటింటికి తిరిగి సాయి భక్తుల చేత భిక్షాటన కార్యక్రమం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో సాయి సమాజం అధ్యక్షులు త్రిపురమల్ల అంజయ్య కార్యదర్శి ఓరుగంటి నాగేశ్వరరావు కోశాధికారి తోడు పునూరి శేఖర్ జాయింట్ సెక్రెటరీ ఆకుల రాము పెద్దలు కుక్కడపు రామ్మోహన్ రావు ఊరే వెంకయ్య గుండా రమేష్ బాబు మాశెట్టి శ్రీనివాస్ గోపయ్య గణేష్ వంకాయల నరసింహారావు రమణ నోముల సీతరామయ్య ముక్కా దనేష్ మైలవరపు నాగేశ్వరావు పోలిశెట్టి వెంకటేశ్వర్లు వీర్లపాటి భాస్కర్ ప్రతాపరెడ్డి కె స్వామి చల్లా వెంకటేశ్వర్లు మహిళా భక్తులు వంకాయల పద్మావతి వెంకటలక్ష్మి మామిడి విజయ ఎరగాని మౌనిక పెద్ది పుష్ప వంకాయలలక్ష్మి కామేశ్వరమ్మ ఆలయ ప్రధాన అర్చకులు జానకిరామశర్మ తదితరులు పాల్గొన్నారు.

## డైట్ మెస్ చార్జీల పెంపు పట్ల విద్యార్థులు హర్షం

**ఎస్సీ, బిసి, బాయ్స్ హాస్టల్లో డైట్ మెస్ చార్జీల పెంపు ప్రారంభోత్సవం**

**పండుగవాతావరణంలో కొనసాగిన డైట్ మెస్ ఛార్జీల పెంపు ప్రారంభోత్సవాలు**

**ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న మండల అధికారులు"**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 14



మునగాల:రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెసిడెన్షియల్ మరియు సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లలో డైట్ చార్జీలు మరియు కాస్మోటిక్ చార్జీలు పెంపు మరియు విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం మరియు మధ్యాహ్న భోజన కార్యక్రమం పండుగ వాతావరణం లో చేపట్టడం జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రుల తోటి హాస్టల్లోని పరిసరాలను వంటగదులను స్టోర్ రూమ్లను బాత్రూమ్ లను కలియతిరిగి పరిశీలించనైనది మరియు వంటలకు వాడుతున్న వస్తువులను పరిశీలించడం జరిగినది హాస్టల్లో ఫుడ్ కమిటీని ఏర్పాటు చేసిన విషయము తల్లిదండ్రులకు వివరించనైనది ప్రతిరోజు భోజనానికి ముందు హాస్టల్ కు సంబంధించిన వార్డెన్ గాని లేదా సంబంధిత అధికారి గాని ముందుగా భోజనంచేసిన తరువాతనే విద్యార్థులకు వడ్డిస్తున్నామని విషయం తెలియపరచడం జరిగింది. ఆ తదుపరి విద్యార్థులచే ఆటపాటలు నిర్వహించడమైనది తదుపరి రాష్ట్ర ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీలను మరియు కాస్మోటిక్ చార్జీలను వివరిస్తూ ఫ్లెక్సీని ఆవిష్కరించడం జరిగినది మునగాల బీసీ బాయ్స్ హాస్టల్ లో మునగాల తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు, వార్డెన్ జ్యోతి, డాక్టర్ పూజ మాధురి, ఎస్సీ హాస్టల్ గర్ల్స్ యందు ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, వార్డెన్ నీలమ్మ, ఎం.ఎల్.హెచ్.పి. దీప, ఎస్సీ బాయ్స్ హాస్టల్ లో అగ్రికల్చర్ ఆఫీసర్, బుంగ రాజు, డాక్టర్ రవీందర్ ఎస్సీ బాయ్స్ హాస్టల్ కొక్కిరేణి లో ఎం.ఎల్.హెచ్. పి.అశ్లామ్, పాల్గొని నిర్వహించడం జరిగింది.

# రాళ్ల చిట్టెంపల్లి గ్రామంలో శిథిల వ్యవస్థకు చేరిన ప్రాథమిక ఉన్నత పాఠశాల

**నల్ల ట్యాబ్లు బిగించారు నీళ్లు రావడం వచ్చారు**

**స్కూల్ రూమ్లకు కిటికీలు లేక ఎప్పుడు ఏ పాములు చేరుతాయో తెలియదు**







నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

విద్యాబుద్ధులు నేర్చుకోవలసిన విద్యార్థులు విషపురుగులతో సహవాసం చేయడం శోచనీయమని రాళ్ళచిట్టంపల్లి యువకులు ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీటి కొరకు నళ్ళాలు బిగించారు. కానీ నీటి సరఫరా చేయడంలో నిర్లక్ష్యం వహించారు. శనివారం వికారాబాద్ మండల పరిధిలోని రాళ్ళచిట్టంపల్లి గ్రామ యువకులు పశుల రమేష్ తలారి రమేష్ చిట్టంపల్లి శశిధర్ హరిజన అశోక్ గూడెం ప్రసాద్ ఉన్నారు. ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరిందని పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మధ్యాహ్నం భోజనం చేసిన తరువాత మంచి నీరు తాగడానికి విద్యార్థులు ఇండ్లకు పరుగులు పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మరుగుదొడ్డికి వెళ్ళాలన్నా ఇంటికే పరుగెత్తాల్సి వస్తుందని మండిపడ్డారు. మరుగుదొడ్లు నిర్మించారు కానీ నీటి సరఫరా చేయలేదని వారు ధ్వజమెత్తారు. విరామ సమయాల్లో విద్యార్థులు ఆడుకోడానికి తరగతి గది బయటికి రావాలంటేనే జంకుతున్నారన్నారు. పిచ్చిమొక్కలు ఏపుగా పెరగడంతో విషపురుగులకు ఆవాసాలుగా మారాయన్నారు. ఇప్పటికైనా విద్య శాఖాధికారులు స్పందించి రాళ్ళచిట్టంపల్లి ప్రాథమిక పాఠశాల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## నూతనంగా ఏర్పాటు చేసిన "ఎండి టెంట్ హౌజ్‌ను ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేరిలింగంపల్లి డివిజన్ లోగల శ్రీరామ్ నగర్ బీ బ్లాక్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎండి టెంట్ హౌజ్" ను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా టెంట్ హౌస్ ఓనర్ అబ్దుల్ నబీ జన్మదినం సందర్భంగా మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా వ్యాపార రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అలాగే మరికొందరికి ఉపాధి కల్పించాలని, యువత యొక్క స్వయం ఉపాధి ద్వారా దేశాభివృద్ధి తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పురం విష్ణువర్ధన్ రెడ్డి, చాంద్ పాషా, శ్రీరామ్ నగర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లక్ష్మయ్య, వైస్ ప్రెసిడెంట్ ఈశ్వర్ గౌడ్, జనరల్ సెక్రటరీ రాజేందర్ గుప్త, గౌరవ సలహాదారులు నర్సింహా చార్యులు, టెంపుల్ ప్రెసిడెంట్ విజయ్ రెడ్డి, రంజిత్ సాగర్, రవి కిరణ్ తదితరులు.

## సిఎంఆర్ఎఫ్ మంజూరి పత్రాన్ని అందజేసిన పిఏసి చైర్మన్ గాంధీ



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

మియాపూర్ డివిజన్ పరిధిలోని నడిగడ్డ తండాకి చెందిన విరేశం కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి సి ఎమ్ ఆర్ ఎఫ్ ద్వారా మంజూరైన 2,50,000/- రెండు లక్షల యాభై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబదించిన సి ఎమ్ ఆర్ ఎఫ్ మంజూరి పత్రాన్ని బాధిత కుటుంబానికి పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ . అందజేశారు. ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని అన్నారు.

సి ఎమ్ ఆర్ ఎఫ్ వివరాలు

1. మియాపూర్ డివిజన్ పరిధిలోని నడిగడ్డ తండాకి చెందిన విరేశంకి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి సి ఎమ్ ఆర్ ఏఫ్ ద్వారా మంజూరైన 2,50,000/- రెండు లక్షల యాభై వేల రూపాయలుగా మంజూరి అయినవి అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.

ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పి ఏ సి చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు . అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్తోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని.. పి ఏ సి చైర్మన్ గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు. ఈ సందర్భంగా వైద్య చికిత్సకి సహకారం అందించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ చేస్తున్నాము అని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద్ పాల్గొన్నారు.

## టీజీపీఎస్సీ గ్రూప్ -2 పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా పగడ్బందీగా ఏర్పాట్లు పూర్తి

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

శనివారము కలెక్టరేట్ లోని కాన్ఫరెన్సు హాలు నుండి డిసెంబర్ 15, 16 తేదీల్లో నిర్వహించే గ్రూప్-2 పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్ లు, రూట్ ఆఫీసర్స్, ఇన్విజిలేటర్ లతో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ జూం మీటింగ్ నిర్వహించారు. జిల్లాలో డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు నిర్వహించేందుకు 30 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వికారాబాద్ రీజినల్ పరిదిలో 19, తాండూర్ రీజినల్ లో %శ్రీ%1 పరీక్ష కేంద్రాలలో మొత్తం 10381 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. వికారాబాద్ మండలంలో 14 పరీక్ష కేంద్రాలు, పూడూరు మండలం 1, పరిగి మండలం 4 పరీక్ష కేంద్రాల్లో అదేవిధంగా తాండూర్ మండలంలో 11 పరీక్ష కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా లో మూడు 4401,4402,4404 (పి డబ్ల్యు డి ) సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగందని తెలిపారు.

పరీక్షల నిర్వహణకు సంబంధించి ఇన్విజిలేటర్ లు, శాఖ పరమైన అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు తమ విదులు నిర్వహించాలని, పరీక్ష పత్రాలను తీసుకువెళ్లేందుకు బందోబస్తు, ఎస్కార్ట్‌తో తీసుకెళ్లాలని, పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ విదించనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో గ్రూప్ 2, పరీక్షల నిర్వహణకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం, పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.

డిసెంబర్ 15వ తారీకు ఉదయం 10. నుండి 12. 30, వరకు, మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 5.30 వరకు, డిసెంబర్ 16వ తారీకు ఉదయం,10 గంటల నుండి 12.30. వరకు, మధ్యాహ్నం 3. గంటల నుండి సాయంత్రం 5. 30 వరకు ఉంటుందని తెలిపారు.

పరీక్ష హాల్లో పరీక్ష ప్రారంభానికి ముందే ఓఎంఆర్ షీట్ పై ఇన్విజిలేటర్ లు పరీక్షా రాసే అభ్యర్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఓఎంఆర్ షీట్‌లో అత్యంత జాగ్రత్తగా అభ్యర్థులు వారి వివరాలను కేటాయించిన విధంగా పూర్తి చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లకు అనుమతి లేదన్నారు. పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని, పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే గేట్లు మూసివేస్తామని, గుర్తింపు పొందిన ప్రభుత్వ ఒరిజినల్ ఐడెంటిటీ కార్డును తప్పనిసరిగా తమ వెంట తీసుకెళ్లాలని సూచించారు. పరీక్ష సమయ పాలనకు సూచికగా ప్రతీ అర్ధగంటకోసారి బెల్ మోగుతుందని తెలిపారు. అదే విధంగా మాల్ ప్రాక్టీస్ కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థులు ఎటువంటి ఆందోళనకు గురికావద్దని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని తెలిపారు. సమావేశంలో అదనపు ఎస్పీ టి వి. హనుమంత రావు, అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్ డి ఓ వాసు చంద్ర, పబ్లిక్ సర్వీస్ రీజినల్ కోఆర్డినేటర్ లు నరేంద్ర కుమార్, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ నెమత్ హోలీ, తహసీల్దర్లు, గ్రూప్ 2, పరీక్షల ప్రత్యేక అధికారులు, చీఫ్ సూపర్డెంట్, డిపార్ట్మెంట్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

## నూతనంగా అమలు చేస్తున్న డైట్ మెనూను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి



పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ నారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, ఆర్డీవో వాసు చంద్ర , కళాశాల ప్రిన్సిపాల్ మహబూబ్ పాతిమా , మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శంషాద్ బేగం , కౌన్సిలర్లు , ప్రజాప్రతినిధులు , విద్యార్థులు, తల్లి తండ్రులు తదితరులు.

- కామన్ డైట్ ప్లాన్‌ను లాంఛనంగా ప్రారంభించిన అనంతరం స్పీకర్ ప్రసాద్ కుమార్ స్టోర్ రూం ను సందర్శించి, సన్నబియ్యం, సరుకుల నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంచారు. పెంచిన ధరలకు అనుగుణంగా కొత్త డైట్ మెనూ ను ఈరోజు ప్రారంభించడం జరిగింది.

విద్యార్థులు చక్కగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలి. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని, ఉన్నత లక్ష్యాల దిశగా ముందుకు సాగాలి. అన్ని సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు వీలుగా ప్రభుత్వం కామన్ డైట్ ప్లాన్ ను ప్రారంభించింది. తద్వారా పిల్లలకు పోషకాలతో కూడిన బలవర్ధక ఆహారం అందుతుంది. విద్యార్థులు మరింత మెరుగైన విద్యను అభ్యసించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి నా అంతటి వారు కావాలి. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటున్నామనే భావనను దరి చేరనివ్వకుండా ఏకాగ్రతతో చదువుకుని జీవితంలో స్థిరపడడం ద్వారా కన్నవారి కలలు నిజం చేసి, గురువులకు, జిల్లాకు మంచి పేరు తేవాలి.

## నేత నగర్ కాలనీలో జోషి రాఘవేంద్ర శర్మ నేతృత్వంలో ఘనంగా శ్రీ దత్త జయంతి మహోత్సవాలు

**కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్**



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో శ్రీ సాయి బృందావన్ క్షేత్రంలో జోషి రాఘవేంద్ర శర్మ నేతృత్వంలో శిరిడి సాయిబాబా ఆలయంలో శ్రీ దత్త జయంతి మహోత్సవ సందర్భంగా గురువులని పూజించడం గురువుల విగ్రహాలని స్థాపన మరియు హారతి తీర్థ ప్రసాదము అన్న ప్రసాదము అందించిడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, మాజీ కౌన్సిలర్ వీరేశం గౌడ్ కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్, శ్రీ దత్త జయంతి పండుగను ఘనంగా జరుపుకోవడం, గురువులను పూజించడం జరిగింది. సమాజంలో అందరూ కూడా గురువులను పూజించాలి తల్లిదండ్రులను పూజించాలి పెద్దలను గౌరవించాలి సమాజంలో సమాజమే దేవాలయం ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధ మర్యాదలతో జీవించాలి. అందరూ ఐక్యమత్యంతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రాయుడు, ఆశయ్య గౌడ్, గణేష్ బాబు, నారాయణ, కాలనీలో పెద్దలు మహిళలు యువకులు చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి దర్శించుకున్నారు.

## నూతన డైట్ మెనును ప్రారంభించిన కార్పొరేటర్ కళ్ళెం నవజీవన్ రెడ్డి







హయత్ నగర్ నీలగిరి వార్త (డిసెంబర్14):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనారిటీ వసతి గృహాలు మరియు గురుకులాలలో డైట్ ఛార్జీలు పెంచడాన్ని హర్షం వ్యక్తం చేస్తూ శనివారం ఉదయం ఎల్బీనగర్ నగర్ నియోజకవర్గం పరిధి హయత్ నగర్ డివిజన్ పరిధిలోని వసంత్ నగర్ లోని మైనారిటీ బాలికల వసతి గృహాన్ని హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సందర్శించి పెంచిన డైట్ ఛార్జీలను ప్రారంభించడం జరిగింది. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ తహసీల్దారు కె. జానకి, చీఫ్ ప్లానింగ్ అండ్ స్పెషల్ యూనిపామ్ డైట్ ఆఫీసర్ సౌమ్య, ఎడ్యుకేషన్ అడల్ట్ స్పెషల్ ఆఫీసర్ నాగలక్ష్మి, ప్రిన్సిపాల్ దేవిరెడ్డి జ్యోతి తో పాటు విద్యార్థుల తల్లి దండ్రులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గౌలిదొడ్డి సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ బాలికల పాఠశాలలో కొత్త మెనూ ప్రారంభం

**ముఖ్య అతిదిగా పాల్గొన్న పిఏ సి చైర్మన్ గాంధీ**

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

విద్యాలయాల సంస్థ (' టి ఎస్ ఆర్ డ బ్ల్యూ ఐ ) బాలికల పాఠశాలలో జరిగిన కొత్త మెనూ ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు , కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ .

ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు అన్ని రకాల మంచి వసతులతో పాటు , నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంది అని, ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు ను దృష్టిలో పెట్టుకొని గొప్ప నిర్ణయం తీసుకున్నారు అని, విద్యార్థుల తరుపున నా తరుపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను అని పి ఏ సి చైర్మన్ గాంధీ కొనియాడారు. ప్రతి సంక్షేమ వసతి గృహంలో కామన్ డైట్ మెనూను ప్రారంభించడం జరిగినది , యూనిఫాం ప్రిపరేషన్ విధానం, స్టోరేజీ కిచెన్ డైనింగ్ ఏరియా నిర్వహణ యొక్క స్టాండర్డైజేషన్ పై తీసుకున్న చర్యల పై వివరించాల్సిన బాధ్యత మన అందరి పై ఉంది అని పి ఏ సి చైర్మన్ గాంధీ అన్నారు.

1. ప్రభుత్వం 8 సంవత్సరాల తర్వాత డైట్ ఛార్జీలను ప్రస్తుత రేటు నుండి 40% పెంచడం జరిగినది.

2. ప్రభుత్వం 16 సంవత్సరాల తర్వాత కాస్మెటిక్ ఛార్జీలను 200% కంటే ఎక్కువ పెంచింది.

3. అన్ని నివాస సంస్థలలోని బోర్డర్ల వ్యక్తిగత పరిశుభ్రత అవసరాలను అలాగే పేద సామాజిక-ఆర్థిక నేపథ్యాల నుండి వచ్చిన విద్యార్థుల పోషకాహార అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం చాలా ప్రత్యేకంగా ఉంటుంది అని,

4. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కాంప్లెక్స్ ఏర్పాటు వంటి వినూత్న కార్యక్రమాలు విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యా మరియు పాఠ్యేతర మౌలిక సదుపాయాలను అందించడంలో నిబద్ధతను చూపుతున్నాయి.

5. రాష్ట్రవ్యాప్తంగా ఏకరీతి ఆహార ప్రణాళికను ఏర్పాటు చేయడం మరియు డైట్ తయారీ సర్వింగ్ మెథడాలజీని ప్రామాణీకరించడం తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మూలలో ఉన్న వసతి గృహాలలో పోషకమైన ఇంకా రుచికరమైన ఆహారాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ విధమైన నిబద్ధత భారతదేశంలోనే మొదటిది మన రాష్ట్రం అని , ప్రపంచంలోని ఏ దేశంలోనూ లేనిది మన రాష్ట్రంలో





అమలు చేయడం గొప్ప విషయం అని,

6. స్టోరేజీ లేఅవుట్, కిచెన్ ఫ్లోర్ మేనేజ్‌మెంట్, ప్రొవిజన్ ప్రొక్యూర్‌మెంట్ సహాయంతో మరియు డిస్ట్రిబ్యూషన్‌తో పాటు డైనింగ్ ఏరియా మేనేజ్‌మెంట్ మరియు ఫుడ్ సర్వింగ్ ప్రాక్టీస్‌ల ప్రమాణీకరణ ఆహార సరఫరా నాణ్యతను నిర్ధారిస్తుంది, ఆహారంలో ఎలాంటి కలుషితం కాకుండా మరియు ఫుడ్ పాయిజనింగ్ అవకాశాలను తొలగిస్తుంది అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.

విద్యార్థులకు శుచి శుభ్రతతో కూడిన చక్కటి రుచికరమైన భోజనం అందించాలని విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలను తీసుకోవాలనీ , విద్యార్థులకు మంచి పౌష్టికాహారం తో కూడిన భోజనం తో పాటు మంచి విద్య ను అందించినప్పుడే వారికి ఉజ్వల భవిష్యత్తు ను ఇచ్చినవారం అవుతామని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు . మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని, ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామని, తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయి అని ,మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిఆరోహించాచాలని విద్యార్థులకు పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు నాయకులు గ్రంథాలయ డైరెక్టర్ గణేష్ ముదిరాజ్, మంత్రిప్రగడ సత్యనారాయణ రావు, వినోద్, వేణు గోపాల్ రెడ్డి ,నగేష్ , ప్రభాకర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం 38వ మండల పూజ మహోత్సవ పోస్టర్ విడుదల



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో 38వ మండల పూజ మహోత్సవం కార్యక్రమం సందర్భంగా దేవాలయ గౌరవాధ్యక్షులు చిలువేరు చంద్రమౌళి గురుస్వామి ఆలయ పెండ్కర్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 38వ మండల పూజ మహోత్సవ పోస్టర్ విడుదల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చిలివేరి చంద్రమౌళి గురు స్వామి మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన మండల పూజ మహోత్సవము మరియు 22వ తేదీన స్వామి వారి ఊరేగింపు 23వ తారీకు మహా పడిపూజ కార్యక్రమం నల్లగొండ జిల్లాలోనే అత్యంత వైభవంగా నిర్వహించబడును కావున అయ్యప్ప స్వాములు అయ్యప్ప భక్తులు దేవరకొండ నియోజకవర్గం ప్రజలు వేలాది సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము అయ్యప్ప స్వామివారి యొక్క కృపకు పాత్రులు కాగలరని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించగలరు అనిఅన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి సోమ నరేందర్, గోపర్ల శ్రీను చిలుకూరు భద్రయ్య,బెల్లీదేశ్రీనివాస్, కుంభం శ్రీనివాస్ గౌడ్ నారాయణ దాసు చండీశ్వర్ జల్దా భాస్కర్, నేనావత్ పాండు, కర్నాటి మణిదీప్ తదితర అయ్యప్ప గురుస్వాములు పాల్గొన్నారు.

## విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం

### ఎస్ టి స్పెషల్ హాస్టల్లో డైట్ మెస్ తో మరింత పోష్టికాహారం





దేవరకొండ నీలగిరి వార్త

ఆశ్రమ పాఠశాలను గురుకులాలను బలోపేతం చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజన అందించడంతో పాటు డైట్ మెస్ చార్జీలు పెంచడం గొప్ప విషయమని స్పెషల్ దేవరకొండ ఏపీఓ స్పెషల్ ఆఫీసర్ రామచంద్రం అన్నారు. దేవరకొండ పట్టణంలోని ఎస్ టి స్పెషల్ హాస్టల్లో డైట్ మెస్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. మెస్చార్జిల మెనూ పోస్టర్ను ఆవిష్కరించారు .అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యను బలోపేతం చేయడం కోసం ఇంటిగ్రేటెడ్ పాఠశాలలతో పాటు గురుకులాలు ఆశ్రమ పాఠశాలలో స్పెషల్ హాస్టల్లో నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందిస్తూ బలవర్ధకమైనటువంటి పదార్థాలతో భోజనాన్ని అందించి విద్యార్థులు ఎదుగుదలకు దోహదం చేస్తుందని తెలిపారు. డైట్ మెస్ ఛార్జీల ద్వారా మరింత పోస్టికమైనటువంటి ఆహారం అందేటటువంటి అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ పుల్య నాయక్ ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ నేతల భాగ్యలక్ష్మి శ్రీనివాస్ యాదవ్, టూటర్స్ అన్వర్ ,రామకృష్ణ, శివ, విద్యార్థిని తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డైట్ మెస్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే





దేవరకొండ నీలగిరి వార్త

రాష్ట్ర ప్రభుత్వం విద్యా ప్రమాణాలను పెంచడంతోపాటు పౌష్టిక ఆహారాన్ని అందించేందుకు కృతనిశ్చయంతో ఉందని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య కోసం అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని హాస్టల్ గురుకులాలలో విద్యార్థుల పౌష్టిక ఆహారాన్ని బలోపేతం చేయడం కోసం మొట్టమొదటిసారిగా దేశ చరిత్రలో కనీ విని ఎరగని రీతిలో 40% మిస్ చార్జీలను పెంచడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే ఎస్టి ఎస్సి బీసీ మైనార్టీ అన్ని వర్గాల విద్యార్థుల కోసం ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకు రూపకల్పన జరిగినట్లు తెలిపారు. ఏ ఒక్క విద్యార్థి పేదరికం కారణంగా విద్యకు దూరం కావద్దని అన్ని వర్గాలకు విద్యను చేరువ చేయడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు .ఈ సందర్భంగా పలు గురుకులాలు హాస్టల్లో తనిఖీలు నిర్వహించి వార్డెన్లను ప్రిన్సిపాల్ లను వసతులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బీసీ గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రమణారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్ ప్రిన్సిపాల్ లో ఉపాధ్యాయులు వార్డెన్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో పౌష్టిక ఆహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### విద్యార్థుల ఎడ్యుకేషన్ టూర్స్‌కు టూరిజం కార్పొరేషన్ తరపున సహకారం అందిస్తా

### నూతన యూనిఫామ్ డైట్ విధానం ప్రారంభించిన రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి





నీలగిరి వార్త, సూర్యాపేట:-

నిరుపేద విద్యార్థులు చదువుకునే గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించేందుకు ప్రభుత్వం డైట్ చార్జీలను పెంచిందని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బాలుర గురుకుల పాఠశాలలో డైట్ చార్జీల పెంపు నూతన యునిఫామ్ మెనూ అమలు ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని గురుకుల పాఠశాలలో సంక్షేమ హాస్టల్లో డైట్ చార్జీలను పెంచిందని, 8 సంవత్సరాల తర్వాత 40% డైట్ చార్జీలను అదేవిధంగా పదహారేళ్ల తర్వాత కాస్మోటిక్ చార్జీలను 200% ప్రభుత్వం పెంచిందన్నారు. తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల. పేద విద్యార్థులకు మంచి చదువు అందించాలని, ప్రతి మండలానికి 300 కోట్ల రూపాయల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారని 1వ తరగతి నుండి ఇంటర్ వరకు చదువుకునే విధంగా శ్రీకారం చుట్టారని తెలిపారు. బాలుర గురుకుల పాఠశాలలో బెంచీలు, బాత్రూములు కట్టించే బాధ్యత తాను తీసుకుంటానని అలాగే అదనపు తరగతి గదులు లేక ఇబ్బంది అవుతుందని దీనిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేస్తానని అన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డివొ వేణుమాధవ్, ఫారెస్ట్ అధికారి శాంతా రామ్, మున్సిపల్ చైర్మన్ అన్న పూర్ణ, సోషల్ వెల్ఫేర్ అధికారి లత, , కౌన్సిలర్ లు షఫి వుల్లా, వెలుగు వెంకన్న, గంగాభవాని, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముదిరెడ్డి రమణారెడ్డి, గట్టు శ్రీనివాస్, రమేష్ నాయుడు, జ్యోతి కరుణాకర్, డాక్టర్ రామ్మూర్తి, ఫరూక్, ధర్మా నాయక్, ప్రిన్సిపాల్ విద్యాసాగర్, పేరెంట్స్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డైట్ మెస్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ వేడుకలు





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని రాష్ట్ర ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలలు గురుకులాలలో కామన్ డైట్ చార్జీల పెంపు ఒక చారిత్రాత్మకమని స్పెషల్ ఆఫీసర్ ఎంపిఓ నీలిమ అన్నారు శనివారం స్థానిక గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో కళాశాల హాస్టల్ లో డైట్ మిస్ చార్జీల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని పంచాయతీరాజ్ డి.ఇ .బి. లింగారెడ్డి తో కలిసి మెనూ చాటును ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గురుకులాలు ఆశ్రమ పాఠశాలలో మెరుగైన భోజనాన్ని పౌష్టికాహారాన్ని అందించడం కోసం 40 శాతం మిస్ చార్జిలను పెంచడం విద్యార్థినీ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ శేఖర్ రెడ్డి హెచ్ఎం పద్మ ప్రతాప్ నగర్ మాజీ సర్పంచ్ జరుపుల లక్ష్మి, ఉపాధ్యాయులు కవిత ఎన్ .మమత కవిత టీ మమతా ఎస్ కవిత షమీనా స్వాతి పద్మ రాజేశ్వరి విజయలక్ష్మి విజయ్ కుమారి పద్మ కవిత సరిత విద్యార్థినీ విద్యార్థులు విద్యార్థినీల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎస్సీ స్పెషల్ హాస్టల్లో డైట్ మెస్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ వేడుకలు

### విద్యార్థులతో కలిసి భోజనం చేసిన తహసిల్దార్





దేవరకొండ నీలగిరి వార్త

విద్యా ప్రమాణాలతో పాటు ఆశ్రమ గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు పౌష్టికాహారం నాణ్యమైన భోజనాన్ని అందించడం కోసం డైట్ మెస్ చార్జీలు పెంచడం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని దేవరకొండ తాసిల్దార్ సంతోష్ కిరణ్ అన్నారు శనివారం డైట్ మిస్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో మెనూ చాటును ప్రారంభించి వివరాలను అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వానికి బాసటగా నిలవాలని తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఆశ్రమ గురుకులాలలో నాణ్యమైన పౌష్టికాహారం భుజించి బంగారు బాటలు వేసుకోవాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తూ గురుకులాలలో నాణ్యమైన విద్యతో సకల సౌకర్యాలను పటిష్టమైన భోజనాన్ని అందిస్తుందని తెలిపారు . హరిజన గిరిజన మైనార్టీ బీసీ విద్యార్థులు లక్ష్యాలతో ఉన్నత శిఖరాల వైపు అడుగులు వేయాలని తెలుపరు .ఈ కార్యక్రమంలో వార్డెన్ చిన్న సైదా నాయక్ హాస్టల్ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## డైట్ మెస్ చార్జీల పెంపు పట్ల విద్యార్థులు హర్షం

### ఎస్టి డిఎన్టి బాయ్స్ హాస్టల్ లో డైట్ మెస్ చార్జీల పెంపు ప్రారంభోత్సవం

### పండగ వాతావరణంలో కొనసాగిన డైట్ మెస్ చార్జీల పెంపు ప్రారంభోత్సవాలు

### పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ కమిషనర్ వై సుదర్శన్

### విద్యార్థులతో కలిసి భోజనం చేసిన చైర్మన్ కమిషనర్





దేవరకొండ నీలగిరి వార్త

సంక్షేమ హాస్టల్లో గురుకులాలలో నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని మరింత బలోపేతం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం గతం ఎన్నడూ లేని విధంగా 40% డైట్ మెస్ చార్జీలనుచేయలను పెంచడం గొప్ప హర్షించదగిన విషయమని దేవరకొండ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ కమిషనర్ వైస్ సుదర్శన్ అన్నారు శనివారం పురపాలక సంఘం దేవరకొండ 8 వ వార్డు గాంధీనగర్ నందలి యస్.సి.డి.డి. బాయ్స్ హాస్టల్ నందు ఇటీవల పెంచిన డైట్ చార్జీలు మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా ప్రారంభించారు. చార్జీలు పెంచిన సందర్భంగా హాస్టల్ ను తనిఖీ చేసి మెనూ పరిశీలించి అమలుచేయాలని హాస్టల్ సిబ్బందికి ఆదేశించారు. విద్యార్థులతో, వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. విద్యార్థులు మంచిగా చదువుకొని సమాజానికి సేవ చేయాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ వై. సుదర్శన్, వార్డు కౌన్సిలర్ నేతల్ల భాగ్యలక్ష్మి శ్రీనివాస్, తిరందాసు కృష్ణయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్ సురిగి శంకర్, హాస్టల్ వార్డెన్ నాగరాజు, మునిసిపల్ సిబ్బంది రవికుమార్, శ్రీకాంత్, హాస్టల్ సిబ్బంది శివ, సైదులు, భీమమ్మ పాల్గొన్నారు.

## డి.ఎస్.పి రిలే నిరాహార దీక్షలు



నాంపల్లి నీలగిరి వార్త డిసెంబర్ 14:

మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రెండో రోజు రిలే నిరాహార దీక్షలకు టిడిపి మండల అధ్యక్షురాలు మొ గుదాల పార్వతమ్మమద్దతు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ లో వున్న 90% వున్న బీసీ ఎస్సీ ఎస్టీ ల కు విద్య, వైద్యం, ఉపాధి,ఇల్లు,భూమి,ఈ అయిదు డిమండ్స్ నీ అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ గిరి మండల కన్వీనర్ ఈరిగి సుధాకర్ మహారాజ్, మండల నా యకులు చిరంజీవి,సురేష్,సందీప్,మోహన్,నరేందర్,శివన్,రాజు,ర మేష్ ఎండిదస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

## లింకు రోడ్లకు నిధులు మంజూరు చేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి డిసెంబర్ 14:

గ్రామీణ ప్రాంతాలలో లింకు రోడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండశ్రీశైలం కోరారు. శనివారం గట్టుపల్ మండలం అంతంపేటలో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. లింకు రోడ్లు సరిగా లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పింఛన్ దారులకు పింఛన్ పెంపు పై ఇచ్చిన హామీని అమలు చేయాలని, ఇందిరమ్మ కమిటీల్లో రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.రైతాంగానికి రైతు భరోసా కింద మూడు పంటలకు రైతు భరోసా డబ్బులు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా రైతాంగానికి రైతు భరోసా నాలుగు పంటల డబ్బులురైతు ఖాతాలో జమ చేయాలని,రుణమాఫీ, రైతాంగానికి సంబంధించినప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందే విధంగా కృషి చేయాలని కోరారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను, మహిళలకు 2500రూపాయలు,కూలీలకు12,500రూపాయలుఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం గట్టుప్పల మండల కార్యదర్శికర్నాటి మల్లేశం, రాచమల్ల వెంకట్ రెడ్డి,సైదులు, డి. శ్రీశైలం,ఐత రాజువెంకన్న, చంద్రయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి, ముఖ్యమంత్రి సహాయనిధి, చెక్ పంపిణీ చేసిన, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 14

మునగాల: మండలపరిధిలోని కలకోవ గ్రామానికి చెందిన చిర్ర వీరభద్రం,కు ముఖ్యమంత్రి సహాయనిధి22000/ వేలరూపాయల చెక్ ను, కలకోవ గ్రామానికి చెందిన చిర్ర వీరభద్రం,కు కోదాడ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే ఉత్తం పద్మావతిరెడ్డి, బాధ్యుడికి అందించటం జరిగింది.ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు కొప్పుల జయపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బుచ్చిపాపయ్య, కాంగ్రెస్ పార్టీజిల్లా కార్యదర్శులు ఎలక నరేందర్ రెడ్డి, కాసర్ల కోటేశ్వరరావు,దేవినేని రవి, మండలప్రధానకార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, అమరబోయినమట్టయ్య, కలకోవ కాంగ్రెస్ పార్టీగ్రామశాఖఅధ్యక్షులు పనస శంకర్, పాతకోట్ల బాలయ్య, నాగార్జునపు శేషాచారి,జిల్లపల్లి లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్ పంపిణీ



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 14

మునగాల: మండల పరిధిలోని,గణపవరం గ్రామానికి చెందిన పచ్చిపాల సైదమ్మకు ముఖ్యమంత్రి సహాయనిధి 18000/ వేలరూపాయల చెక్ నుకు కోదాడ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కొప్పుల జైపాల్ రెడ్డి,బాధితకుటుంబలకు, అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బుచ్చిపాపయ్య, కాంగ్రెస్ పార్టీజిల్లా కార్యదర్శులు ఎలక నరేందర్ రెడ్డి, కాసర్ల కోటేశ్వరరావు,దేవినేని రవి, మండలప్రధానకార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, అమరబోయినమట్టయ్య, మునగాల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖఅధ్యక్షులు కొమ్ము వీధరావు,భీమపంగు శంకర్, రాయబారపు సుధీర్, జిల్లపల్లి లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## నరసింహులగూడెం నుండి జగన్నాధపురం, వరకు రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 14

మునగాల: మండల పరిధిలోని నరసింహులగూడెంలో కోట్లతో నరసింహుల గూడెం నుంచి జగన్నాధపురం వరకు పంచాయతీరాజ్ రోడ్డుకు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పనులను త్వరిత గతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొప్పుల జయపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చి పాపయ్య, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖఅధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్నను దర్శించుకున్న ఇన్ కమ్ టాక్స్ ఆంధ్ర తెలంగాణ రిజియన్ ప్రిన్సిపల్ మితాలి మధుస్మిత





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ఐఆర్ఎస్ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ ఆఫ్ ఇన్ కమ్ టాక్స్ ఆంధ్ర తెలంగాణ రిజియన్
వేములవాడ రాజ రాజేశ్వరస్వామి వారి దర్శనం చేసుకున్న అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు ఆశీర్వ చనం చేశారు ఆలయ పర్యవేక్షకులు బి తిరుపతిరావు కమిషనర్ కు శేష వస్త్రం అందించి లడ్డు ప్రసాదం ఇచ్చారు. వీరి వెంట ప్రోటోకాల్ ఏఈఓ అశోక్ ఆరే సిబ్బంది ఉన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ దెబ్బకు కాంగ్రెస్‌కి పట్టిన దయ్యం వదిలినట్టే ఉంది

## నిమ్మశెట్టి విజయ్ కౌన్సిలర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



వేములవాడ పట్టణంలో విజయ్ మాట్లాడుతూ గత సంవత్సర కాలం నుండి తెలంగాణ రాష్ట్రంలోని గురుకులాల్లో విద్యార్థులకు సరైన భోజన వసతులు కల్పించలేని కాంగ్రెస్ పార్టీ వల్ల తెలంగాణ రాష్ట్రంలో 45 విద్యార్థులకు పైగా చనిపోయారు 900 కు పైగా విద్యార్థుల అస్వస్థకు గురయ్యారు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమంలో 1500 మంది విద్యార్థుల బలిదానాలు చేసిన స్పందించలేదు పదేళ్ల తర్వాత తెలంగాణలో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మళ్లీ విద్యార్థుల చావులను కళ్ల చూస్తుంది రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెలకు ప్రతి వారానికి ఎక్కడో ఒకచోట గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ అనేది జరుగుతూనే ఉంది గురుకులాల్లో చదువుకునే విద్యార్థులకు సరైన భోజన సదుపాయం లేక అల్లాడుతుంటే బిఆర్ఎస్ పార్టీ గత ఏడు నెలల నుంచి పోరాటం చేస్తే భారత రాష్ట్ర సమితి పార్టీ దెబ్బకు కాంగ్రెస్ ప్రభుత్వంలో కదలిక వచ్చింది అడిగేవాడు లేకుంటే కాంగ్రెస్ పార్టీ ఎంతకైనా తెగిస్తుంది ఏ రోజు కైనా తెలంగాణ ప్రజల పక్షమ్ వహించేది టిఆర్ఎస్ పార్టీనే అని తెలిపారు.

# రైతు సమస్యల పై అసెంబ్లీలో మాట్లాడాలి.. ఎమ్మెల్యేకు వినతి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
అసెంబ్లీలో రైతు సమస్యల పై మాట్లాడాలని కోరుతూ కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డిని భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమాతో పాటు వివిధ సమస్యల పై అసెంబ్లీలో చర్చించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా అధ్యక్షులు పైడి విఠల్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబీర్ ఆనంద్ రావు, జోనల్ అధ్యక్షులు లొంక వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాలు రెసిడెన్షియల్ గిరిజన పాఠశాలలో డైట్ కాస్మోటిక్ చార్జీల పెంపు ప్రారంభోత్సవం

## కార్యక్రమాన్ని ఇందిరమ్మకాలనీలో రాజన్న సిరిసిల్ల జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ ప్రారంభించారు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రారంభించిన సందర్భంగా వసతి గృహంలో పరిసర ప్రాంతాలను సందర్శించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేస్తూ భోజనం ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు ప్రతిరోజు విద్యార్థులకు వైద్యం ఎలా అందిస్తున్నారో తెలుసుకున్నారు. అనంతరం సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డైట్ కాస్మోటిక్ పెంపును ప్రారంభించారు ఇట్టి కార్యక్రమంలో సిరిసిల్ల వైస్ చెర్మెన్ నెరేళ్ల నర్సింగమ్ గౌడ్ తంగళ్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాలగం ప్రవీణ్ రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గడ్డం మధుకర్ చోటు గుగ్గిళ్ల శ్రీకాంత్ గౌడ్ కొంపెల్లి శ్యామ్ మిరాల శ్రీనివాస్ యాదవ్ కళాశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల కామారెడ్డి జిల్లా కమిటీ సమావేశం

నీలగిరి వార్త



భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం కామారెడ్డి జిల్లా కమిటీ అధ్యక్షులు.
శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం ద్వారా జిల్లా సమావేశమైన లోనీ పదవులు నియమించడం జరిగింది. భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం జిల్లాలోని వివిధ మండలం కమిటీల. ద్వారా జిల్లా కమిటీ లో ఎన్నికైన కార్మిక.నాయకులందరూ హాజరై ఈ.సమావేశంలో పాల్గొన్నారు.ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పు సాయికుమార్ రావడం జరిగింది. జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా సమావేశంలో ప్రతి నెల 15 తారీకు సమావేశం ఉంటుంది అన్నారు.జిల్లాలోని అన్ని మండలాల కమిటీలు వెయ్యాలని. వేసిన తర్వాత. మండల కమిటీ ద్వారా. లెటర్ ఫైడ్ ద్వారా కార్మిక లేబర్ కార్డులు చేయించాలని చెప్పారు. కార్మిక సంఘ కమిటీలో నాయకులు కార్యకర్తలతో కలిసి నిజ కార్మికులకు కార్డులు మరియు కార్డులు రెన్యువల్ కొరకు. లబ్ధిదారులకు మాత్రమే బెనిఫిట్ అందజేయాలని.కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండలం నుండి. కామారెడ్డి జిల్లా కమిటీలో ఎన్నికైన . జిల్లా కార్యదర్శి. కరీం. కామారెడ్డి జిల్లా ప్రచార కార్యదర్శి. పెద్దబాలి. సాయిలు. మరియు. కోశాధికారి. %ణ%. శ్యామ్. నియమించడం జరిగింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పు సాయికుమార్ . గారి ఆదేశాల మేరకు. కామారెడ్డి.జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం. ఎల్లారెడ్డి డివిజన్ . నిజం సాగర్ మండలం.ఇన్చార్జిగా ,మార్లు సాయిబాబు. నియమించడం జరిగింది. ఇన్చార్జిగా నియమించిన నందుకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పు సాయికుమార్. జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ అన్న కి కృతజ్ఞత తెలిపారు.మర్లు సాయిబాబుమాట్లాడుతూ మండలల కమిటీలులో నిజమైన కార్మికులను కమిటీలో తీసుకుంటాం అని అన్నారు .మరియు. నిజ కార్మికులను ఐక్య పరుస్తూ అందరిని ఒకే తాటిపైకి తెస్తూ ప్రతి నిజ మైన కార్మికునికి లేబర్ కార్డు అందేలా చూస్తానుఅని అన్నారు.

# రెగ్యులర్ చేయాలని సర్వ శిక్ష అభియాన్ కేజీబీవీ కాంట్రాక్టు ఉద్యోగుల నిరవధిక సమ్మె



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా సర్వ శిక్ష అభియాన్ కేజీబీవీ కాంట్రాక్టు ఉద్యోగుల ఆధ్వర్యంలో సిరిసిల్ల కలెక్టరేట్ ఎదుట జరుగుతున్న నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలిపిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు తెలంగాణ సమగ్ర శిక్ష ఒప్పంద ఉద్యోగుల సంఘము టిఎస్.ఎస్. యుఎస్ కేజీబీవీ వారి డిమాండ్లు నెరవేర్చాలని సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ముందు నిరవధిక సమగ్ర దీక్ష చేపట్టారు వారికి సంఘీభావం తెలియజేసిన బీఆర్ ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య మాజీ జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి మాజీ టెక్స్టైల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మ్యాన రవి సత్తర్ తదితరులు పాల్గొన్నారు కేజీబీవి స్పెషల్ ఆఫీసర్లు పావని శ్యామల పద్మ కల్పన స్వప్న వసంత శిరీష వనిత ఇందిర లింగవ్వ శకుంతల సర్వ శిక్ష అభియాన్ తదితర కాంటాక్ట్ ఉద్యోగులు తదితరులు నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు.

# పాఠశాలలో కామన్ డైట్ మెనూను ప్రారంభించిన ప్రభుత్వ విప్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న న్యూ కమాన్ డైట్ కార్యక్రమాన్ని వేములవాడ పట్టణంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ స్కూల్(గర్ల్స్ మానాల) లో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు పాఠశాలలోని వంట గది బియ్యం కూరగాయలను పరిశీలించారు అనంతరం పాఠశాలలో కామన్ డైట్ మెనూ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ కొత్త డైట్ ప్రారంభం అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విద్యార్థులతో సరదాగా నృత్యాలు చేశారు కార్యక్రమంలో పాల్గొన్న ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి ఎమ్మార్వో మహేశ్ సీఐ విరప్రసాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేశ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ కౌన్సిలర్లు ఇప్పపుల అజయ్ అన్నారం శ్రీనివాస్ సింగల్ విండో డైరెక్టర్ తోట రాజు తదితరులు ఉన్నారు.

# ఏకరీతి ఆహార ప్రణాళికను ప్రారంభించిన నగర మేయర్



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త
సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల వరంగల్ తూర్పు లో ఏకరీతి ఆహార ప్రణాళిక ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర మేయర్ గుండు సుధారాణి , గౌరవ అతిథి 42 వ డివిజన్ కార్పోరేటర్ చందన పూర్ణచందర్ , ప్రత్యేక ఆహ్వానితులు వరంగల్ డి ఈ ఓ జ్ఞానేశ్వర్ , డిడి అడల్ట్ ఎడ్యుకేషన్ ధనరాజు , మల్టీజోన్ వన్ జోనల్ ఆఫీసర్ అలివేలు ,కళాశాల ప్రిన్సిపల్ డా|| రాధిక ,వైస్ ప్రిన్సిపల్ డా మమత అధ్యాపక బృందం విద్యార్థినీలు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఈ కార్యక్రంలో వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి ప్రభుత్వ పథకాల గురించి వివరించారు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ చదువుతో పాటు అన్ని రంగాలలో ముందుకు రావాలన్నారు. అంతర్ విశ్వవిద్యాలయ సౌత్ ఇండియా చెస్ టోర్నమెంట్ లో ఎంపికైన విద్యార్థినిని అభినందించారు , సీఎం రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల కొరకు మహిళా అభివృద్ధి కొరకు ఎంతో కృషిచేస్తున్నారని తెలిపారు. కళాశాలలో ఉన్న జిమ్ యోగా సౌకర్యాల గురించి తెలుసుకున్నారు.కళాశాలలోని వంటగది ఇతర పరిసరాలను తనిఖీ చేసారు విద్యార్థినిలు తల్లిదండ్రులతో పాటు సహ పంక్తి భోజనం చేసారు.42 వ డివిజన్ కార్పోరేటర్ గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం ఇస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని అభివృద్ధి దిశగా అడుగులు వేయాలన్నారు.డీయీవో మాట్లాడుతూ అన్ని విద్యాలయాలలో సౌకర్యాలగురించి , ఇంటిగ్రేటెడ్ స్కూళ్ళ గురించి వివరిస్తూ విద్యావశ్యకతను తెలియజేసారు. ఫోన్ లకు బానిసలు కాకూడదని సూచన చేసారు. డి డి అడల్ట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ధనరాజ్ మాట్లాడుతూ గురుకులాల ద్వారా విద్యతో పాటు మంచి సౌకర్యాలు లభిస్తున్నాయని తెలిపారు. మల్టీజోన్ వన్ జోనల్ ఆఫీసర్ అలివేలు గారు మాట్లాడుతూ విద్యార్థినీలు డిగ్రీ కళాశాలలను ఉపయోగించుకోవాలనీ ఉన్నత చదువులు చదవడానికి తల్లిదండ్రులు ప్రోత్సహించాలనీ చిన్న వయసులో వివాహం చేయకూడదనీ తెలిపారు ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులకి ఆటలపోటీలు నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు.



# అంతరాష్ట్ర విశ్వవిద్యాలయాల వాలీబాల్ టోర్నమెంట్‌లో బీసీ కాలేజీ హాస్టల్ విద్యార్థులు

## కేరళ రాష్ట్రంలో జరిగిన వాల్ బాల్ టోర్నమెంట్ లో శాతవాహన యూనివర్సిటీ తరపున ఎంపిక

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి




రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ బిసి కాలేజీ బాలుర హాస్టల్ లో ఉంటున్న ఈసారి అఖిల్ తండ్రి దేవయ్య చీర్లవంచ గ్రామం మరియు సిరిపురం మధుసూదన్ తండ్రి రవీందర్ రుద్రంగి గ్రామాలకు చెందిన విద్యార్థులు నవంబర్ 7 రోజున శాతవాహన యూనివర్సిటీలో ఎంపిక ప్రక్రియ జరిగిందని తెలిపారు కేరళ రాష్ట్రం లో దక్షణాది అంతర్రాష్ట్ర విశ్వ విద్యాలయాల వాల్ బాల్ టోర్న మెంట్ పోటీలలో డిసెంబర్ 18 నుండి 22 వరకు జరిగే పోటీలలో పాల్గొంటారని తెలిపారు వీరు ఎంపిక పట్ల బీసీ వెల్ఫేర్ అధికారులు హాస్టల్ వార్డెన్ కోడం లక్ష్మణ్ మరియు హాస్టల్ తోటి విద్యార్థులు తదితరులు సంతోషం వ్యక్తం చేశారు.

# క్రీడాకారులకు క్రీడా దుస్తులను పంపిణీ చేసిన దానె తిరుపతి





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ మండలం నూకలమర్రి గ్రామంలో చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా గ్రామీణ కబడ్డీ పోటీలకు నూకలమర్రి యూత్ క్రీడాకారులకు క్రీడా దుస్తులను పంపిణీ చేసిన బిజెపి నాయకులు దానె తిరుపతి ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి దానే తిరుపతి మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని గ్రామీణ క్రీడాకారులకు రాజకీయ నాయకులు మరింత ప్రోత్సాహం అందించి రాష్ట్రస్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని కోరారు కార్యక్రమంలో నూకలమర్రి ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు గుడిసె సదానందం బిజెపి నాయకులు మంద రాజేందర్ జంగం వంశీ సామోజీ గౌతమ్ చైతన్య యూత్ అధ్యక్షులు చెందనం కిషోర్ గౌతమ్ చైతన్య యూత్ క్లబ్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# దత్త జయంతి శుభాకాంక్షలు తెలియజేసిన వేలుట్ల సంతోష్ కుమార్ ముదిరాజ్

నీలగిరి వార్త



దత్త జయంతిని పురస్కరించుకొని ముదిరాజ్ రాష్ట్ర సంఘం నాయకులు వెల్లుట్ల సంతోష్ కుమార్ ముదిరాజ్ ఎల్లారెడ్డి మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. దత్తుడంటే బ్రహ్మ విష్ణు మహేశ్వరుల త్రిమూర్తి రూపమే దత్తాత్రేయుడని. సకలహరిష్టాలను తీర్చే దైవం దత్తుడని మండల ప్రజలకు ఎల్లవేళలా తన ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నానని తెలియజేయడం జరిగింది.

# పారిశుద్ధ్య కార్మికులకు రక్షణ పరికరాలు



ఖమ్మం, నీలగిరి వార్త డిసెంబర్ 14:
నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు రక్షణ పరికరాలను 54వ డివిజన్ కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేందర్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మంజుల నరేందర్ మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న కృషి అనిర్వచనీయమన్నారు. అలాంటి వారి ఆరోగ్యం ఎంతో ముఖ్యమని, వారు ఆరోగ్యంగా ఉంటేనే స్వచ్ఛ ఖమ్మం సాధ్యపడుతుందన్నారు. పారిశుద్ధ్య కార్మికుల కోసమే రక్షణ పరికరాలైన గ్లౌజులు, బూట్లు, ఇతర దుస్తులు అందించడం జరుగుతుందన్నారు. వీటిని ఉపయోగించుకొని పారిశుద్ధ్య కార్మికులు పనిచేయాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పనిచేస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేంద్రబాబు పాల్గొన్నారు.

## నేడు వైభవలక్ష్మీ షాపింగ్ మాల్ ప్రారంభం



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ చౌరస్తాలో అధునాతన హంగులతో ఏర్పాటు చేసిన వైభవలక్ష్మీ షాపింగ్ మాల్ ను ఆదివారం ఉదయం అతిథుల చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేస్తున్నట్లు షాపింగ్ మాల్ డైరెక్టర్లు వర్రి లలిత్, ప్రదీప్ కుమార్ బజాజ్, పి రిషిత, సూరజ్ సరడ వెల్లడించారు. శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఉదయం 11.19 నిమిషాలకు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, సీతక్క, ఎంపి కడియం కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, కె.ఆర్.నాగరాజు, దొంతి మాధవరెడ్డి, డాక్టర్ బండా ప్రకాష్, బస్వరాజు సారయ్య, మేయర్ గుండు సుధారాణి తదితరులు హాజరై ప్రారంభిస్తారని వారు తెలిపారు. సరికొత్త సాంప్రదాయ వస్త్రాలతో సిల్క్స్, టెక్ టైల్స్, మెన్స్, ఉమెన్స్, కిడ్స్ అన్నిరకాల వస్త్రాలు ప్రత్యేక డిస్కౌంటుతో మాలులో అందుబాటులో ఉంచామని వివరించారు. ప్రారంభోత్సవ ఆఫర్ గా రూ.10 వేల కొనుగోలుపై బంగారు నాణెం ఉచితంగా అందచేయనున్నట్లు తెలిపారు. వరంగల్ మహానగర ప్రజలు ఆదరించాలని లలిత్, ప్రదీప్ కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సూరజ్ సరడ, పల్లం రిషిత పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాల పరామర్శ

### నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహ్మద్ జావేద్

ఖమ్మం, నీలగిరి వార్త డిసెంబర్ 14:




రాఘునాధపాలెం మండలంలో నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహ్మద్ జావేద్ శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా మండల పరిధిలో చిమ్మపూడి గ్రామ అధ్యక్షులు జోనబోయిన పాపయ్య కుమారుడు జోనబోయిన వెంకటేష్ ప్రేమ విఫలం చెంది ఆత్యహత్య చేసుకోవడంతో మృతిని నివాసానికి చేరుకొని వారి కుటుంబాన్ని ఓదార్చి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వెంకటేష్ మృతి తీవ్ర దిగ్రాంతికి గురి చేసిందని ఆయన విచారం వ్యక్తం చేశారు. నేటి యువత ఓటమికి కుంగిగిపోవద్ధని గుండె ధైర్యంతో ముందుకు పోవాలని సూచించారు.తల్లి దండ్రులకు మీ మీదే ఎన్నో ఆశలు పెట్టుకొని జీవిస్తూ ఉంటారని వారి కడుపుకోతకు కారణం కాకూడదని తెలియజేశారు. వెంకటేష్ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవాడని వెంకటేష్ మృతి గ్రామంలో పార్టీకి తీరని లోటని తెలిపారు.అనంతరం అంతిమ యాత్రలో పాల్గొన్నారు. అదేవిధంగా కోటపాడు గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న భూపతిరావ్ కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు. పార్టీ తరపున అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## ఖమ్మం టిడిపి కార్యాలయంలోఎన్టీఆర్ సినీ వజ్రోత్సవం వేడుకలు



ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 14:

స్థానిక ఖమ్మం తెలుగుదేశం జిల్లా పార్టీ కార్యాలయంలో ఈరోజు ఉదయం కేతినేని హరిష్ చంద్ర ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్లమెంట్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో శనివారం నాడు శతజయంతి తెలుగుజాతి గుండెచప్పుడు నందమూరి తారక రామారావు సినీ వారసత్వానికి 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా విశ్వ విఖ్యాత నట సార్వభౌమ పద్మశ్రీ డా. శ్రీ నందమూరి తారక రామారావు అపూర్వ సినీ ప్రయాణాన్ని పురస్కరించుకొని ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవం వేడుకలు తెలుగుదేశం పార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్లమెంటరీ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ పులిపాటి ప్రసాద్ విచ్చేసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు తదనంతరము కేకును కట్ చేసి సీనియర్ టి.డి.పి నాయకులుకార్యకర్తలకు ఈసందర్భంగా సన్మానించినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీ రామారావు చేసిన సేవలను గుర్తుతెచ్చుకొని అభినందించినారు రెండు రూపాయల కిలోబియ్యం పథకాన్ని ఆరోజు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ప్రవేశపెట్టిన మొట్టమొదటి ఘనత ఎన్టి రామారావుకి దక్కుతుందని అన్నారు. ఈ పథకాన్ని ఇప్పటికీ ఏ ప్రభుత్వం వచ్చినా దాన్ని కొనసాగింపు చేస్తున్నారని ఏ ప్రభుత్వమువచ్చిన తీయటానికి సహాశించ టం లేదు అని అన్నారు. ఆరోజు ఎన్టీఆర్ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళుఅని పేద ప్రజలకు సేవ చేయడానికి నేను రాజకీయాలకు వచ్చానని ఆరోజు ఎన్టీరామారావు అన్న మాటలను ఈరోజు నేతలు గుర్తు తెచ్చుకున్నారు ఈ కార్యక్రమంలో మందడపు సుధాకర్, హనుమంతు రెడ్డి,కుతుంబక కృష్ణ ప్రసాద్, జహీరా బేగం, నాగండ్ల లక్ష్మణ్, నారాయణ రావు, పృధ్వి, జయ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న మంత్రులు



భూపాలపల్లి నీలగిరి వార్త.

భూపాలపల్లికి చేరుకున్న మంత్రులు దామోదర రాజనర్సింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు.రామన్నగూడెం హెలీప్యాడ్ వద్ద మంత్రులకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ. అనంతరం భాగిర్ధిపేట ఆర్చి వద్ద గణపురం మండలం బుద్దారం గ్రామం నుండి రేగొండ మండలం కొడవటంచ గ్రామం వరకు రూ.50 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రులు శంకుస్థాపన చేశారు.అనంతరం గణపురం మండలం గాంధీనగర్ యంజేపీ గర్ల్స్ స్కూల్ లో నూతన డైట్ మెనూ ను మంత్రులు, ఎమ్మెల్యే, కలెక్టర్ ప్రారంభించారు. అక్కడే విద్యార్థినీలు, వారి తల్లిదండ్రులతో కలిసి మంత్రులు, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఎస్పీ మధ్యాహ్న భోజనం చేశారు.

## ప్రతి ఒక్కరూ యోగాభ్యాసనం చేయాలి

### ఏవైపివై యోగా అకాడమీని ప్రారంభించిన మట్టా

పెనుబల్లి, నీలగిరి వార్త, డిసెంబర్ 14:




మండల పరిధిలోని వీఎమ్ బంజర గ్రామంలో యోగా మాస్టర్ సీ హెచ్ రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం ఆదియోగి పరమేశ్వర యోగా (ఏవైపివై) అకాడమీని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో ప్రజలకు యోగ ఎంతో అవసరమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర యోగా టీచర్స్ కోఆర్డినేషన్ కమిటీ ప్రెసిడెంట్ యోగాచార్య పీ రవికిశోర్, ఆదియోగి పరమేశ్వర యోగా ఫౌండేషన్ చైర్మన్ ఆచార్య సిద్దిరాములు, ఆయుష్ శాఖ పెనుబల్లి మండలం బాధ్యులు శ్రీనివాస్ నాయక్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అష్టాంగ యోగా అభ్యసిస్తే ప్రతి మనిషి శారీరకంగా, మానసికంగా, ఆరోగ్యపరంగా పలు రకాలుగా బలం చేకూరుతుందని అన్నారు. విధ్యార్థులు, యువత నిత్యం తమ దిన చర్యలో యోగాభ్యాసన్ని భాగం చేసుకోవాలని కోరారు. సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాపితంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులందరికి యోగా శిక్షణ ఇప్పించేందుకు తనవంతుగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైరా మండలం గొల్లపూడి గ్రామ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాశాల ఆయుష్ శాఖ యోగా ఇన్స్ట్రక్టర్ పైళ్ల పద్మావతి యోగా కాంపిటేషన్స్ జడ్జి మరియు థెరపిష్ట్ కోర్సును పూర్తిచేసుకొని ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నందుకు ఆదియోగి పరమేశ్వర యోగా ఫౌండేషన్ నిర్వాహకులు అభినందించి, సర్టిఫికెట్ ప్రదానం చేశారు.

**సంగమేష్ కు ఘన సత్కారం**

ఈ కార్యక్రమం ఆద్యంతం వైరాకు చెందిన గాయకుడు, జర్నలిస్ట్ సూర్యదేవర సంగమేశ్వరప్రసాద్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. " మనిషే మహనీయునిగా మారే తత్వం, శిలా నీవే శిల్పి నీవే శిల్పం నీవే సృష్టిలో " అంటూ మానవ జీవన యానంపై బౌద్ధం ప్రబోధించిన అంశాలని వివరిస్తూ ఆలపించిన గీతాలు సభికులను ఆలోచింపజేశాయి. తన వ్యాఖ్యానం, గీతాలతో అలరించిన సంగమేశ్వరప్రసాద్ ను ఆదియోగి పరమేశ్వర యోగా ఫౌండేషన్ ఘనంగా సన్మానించి మెమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏవైపీవై వ్యవస్థాపకులు తుల్జాపూర్ వినోద్, ఆరెస్సెస్ ఖమ్మం విభాగ సహ కార్యా వహ ఎస్ శివరామకృష్ణ, పెనుబల్లి పీ హెచ్ సీ వైద్యులు డాక్టర్ ఎన్ కిరణ్ కుమార్, డాక్టర్ వీఆర్ వీ స్రవంతి, రాంబాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల ఎదుగుదలకు తోడ్పడేలా కామన్ డైట్

**చదువులో పేద పిల్లలు, ధనవంతుల పిల్లలతో పోటీపడాలి**

**40 శాతం డైట్ చార్జీలు, 250 శాతం కాస్మోటిక్ చార్జీల పెంపు**

**5 వేల కోట్లతో యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల నిర్మాణం**

**విద్యార్ధులతో కలిసి భోజనం చేసిన మంత్రి పొంగులేటి**



ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 14:

పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడే విధంగా ఇందిరమ్మ ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మంత్రి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలం, మహ్మదాపురం లోని గిరిజన గురుకుల బాలుర పాఠశాల, కళాశాలలో కామన్ డైట్ మెనూ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. కామన్ డైట్ మెనూ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రికి విద్యార్థులు, అధికారులు బ్యాండ్ వాయిస్తూ, పూలతో ఘనంగా స్వాగతం పలికారు. ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా రూపొందించిన కొత్త డైట్ మెనూను మంత్రి ప్రారంభించారు. కామన్ డైట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్ని మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేదోని పిల్లలు కూడా ధనికుల పిల్లల్లా చదవాలని, పేదోని పిల్లల కోరికలు తీరేలా ప్రభుత్వం డైట్, కాస్మెటిక్ చార్జీలను పెంచిందన్నారు. ప్రభుత్వానికి అదనంగా సుమారు 500 కోట్ల భారం పడుతున్నప్పటికి, దీనిని భారంగా కాక, బాధ్యతగా చేశామని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలే కాక ఇవ్వని వాటిని కూడా అమలు చేస్తున్నామన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పిల్లలతో కలిసి భోజనం చేశారు. అంతకుముందు మంత్రి, పాఠశాలలో సిద్ధం చేసిన వంటలను పరిశీలించారు. స్టోర్ రూమ్ పరిశీలించారు. సామాగ్రి ఎన్ని రోజులకు వస్తున్నది వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రుడ్లను పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న పాఠశాల భవన పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ శ్రీనివాస రెడ్డి, సిఇ శంకర్, డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి, ఇఇ తానాజీ, తహసీల్దార్ రామకృష్ణ, పాఠశాల ప్రిన్సిపాల్, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అన్నారు.గురుకుల విద్యాలయాలు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు డైట్ అండ్ కాస్మోటిక్స్ పైన చార్జిలు పెంచిన సందర్భంగా శనివారం సంగెం మండల కేంద్రంలోని ఎస్టీ గురుకుల బాలుర హాస్టల్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని నూతన కామన్ డైట్ ను లాంఛనం ప్రారంభించారు.అనంతరం పాఠశాల ఆవరణంలోని వంట గది, బాత్ రూములు, పిల్లల కోసం చేస్తున్న వంటలను పరిశీలించారు. విద్యార్థులకు వడ్డించనున్న అన్నం, కూరలను పరిశీలించి నాణ్యత లోపం లేకుండా చూసుకోవాలని, ఆహార పదార్థాల్లో నాణ్యత లోటు ఉంటే చర్యలు తప్పవన్నారు. పిల్లలు వారి తల్లి తండ్రులతో కలిసి భోజనం చేశారు. అనంతరం కుడా ఛైర్మన్ విద్యార్థులతో బోధన ఎలా ఉందని, ఎలాంటి ఆహారం అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. పేరెంట్స్ మీటింగ్ నిర్వహిస్తున్నారా అని ఆరా తీశారు. పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉంటే ప్రిన్సిపాల్, కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని, ప్రభుత్వం డైట్ అండ్ కాస్మోటిక్ చార్జీలను పెంచిందని, విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు, విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మనోధైర్యం కల్పించి వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా చూడాలని అన్నారు.భవిష్యత్తులో గ్రీన్ ఛానల్ ద్వారా మెస్ చార్జీలు చెల్లిస్తామన్నారు. విద్యార్థులకు ఏకారుప దుస్తులు, పుస్తకాలు అన్ని రకమైన కిట్లు అందిస్తున్నామని, తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాల్లో మెరుగైన సౌకర్యాలు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, రానున్న పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థుల నుండి మంచి రిజల్ట్స్ సాధించేలా పప్రణాళిక రూపొందించాలని విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, వసతి సదుపాయాలు కల్పించాలని, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాజ్ కుమార్ ఎంపిడివో, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రజా ప్రభుత్వం చర్యలు

### ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట రిపోర్టర్ నీలగిరి వార్త.



విద్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నదని, అందులో భాగంగానే కామన్ డైట్ మెనూ అమలు చేసున్నామని నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు.శనివారం వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం పరిధిలోని నర్సంపేట పట్టణంలోని మహాత్మ జ్యోతిబాయ్ పూలే గురుకుల విద్యాలయంలో ఆయన కామన్ డైట్ మెనూ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు విద్యాలయాన్ని సందర్శించి తరగతులను, పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో కలిసి భోజనం చేసి విద్యార్థులు తల్లిదండ్రులతో చర్చ గోస్ట్ నిర్వహించారు.ఈ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి రాబోయే తరానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. త్వరలో నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సి స్కూల్ కు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. త్వరలో గురుకులాలకు అద్దె భవనాల సమస్యను నిర్మూలిస్తామని, తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో విద్యా వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం కోసం మెస్ చార్జీలు, కాస్మెటిక్ చార్జీలు 40 శాతం పెంచి ఇవ్వడం జరుగుతుందని, నేడు రాష్ట్ర ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యార్థుల ఆరోగ్యం, విద్య పట్ల చిత్తశుద్ధితో సేవలందిస్తున్నామని అద్దె భవనంలో నిర్వహిస్తున్న, గురుకులాలను శాశ్వత ప్రభుత్వ భవనాలు నిర్మించి విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థినిలు నిర్వహించిన సాంప్రదాయ నృత్యాలు తిలకించి. శాసనసభ్యులు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మంగ, స్పెషల్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, కౌన్సిలర్లు బత్తిని రాజేందర్, శీలం రాంబాబు,పి ఎస్ ఎస్ సి చైర్మన్ బొబ్బల రమణారెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## ట్రైబల్ వెల్ఫేర్ మరియు ఎస్సీ హాస్టల్ని సందర్శించిన ఎంపీడీఓ





ముదిగొండ నీలగిరి వార్త డిసెంబర్ 14

ముదిగొండ మండల పరిధిలోని వల్లభి గ్రామంలోని ట్రైబల్ వెల్ఫేర్ మరియు ఎస్సీ హాస్టల్ వెరిఫికేషన్ కొరకు ఎంపీడీవో తో పాటు, హెడ్ మాస్టర్ శివాజీ, హాస్టల్ వార్డెన్ తోపాటు తల్లీ తండ్రులతో సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్ శ్రీధర్ స్వామి మాట్లాడుతూ పేరెంట్స్ మీటింగ్లో 65 మంది పిల్లల పేరెంట్స్ కి గాను 60 మంది పిల్లల పేరెంట్స్ హాజరయ్యారని మనం ఎంత చేసినా, ఎంత సంపాదించినా కూలికి వెళ్లిన రైతు పని చేసినా పిల్లల కోసమేనని పిల్లలు ఏ విధంగా హాస్టల్లో ఉంటున్నారు వారి యోగక్షేమాలు, బాగోగులు తెలుసుకోవడానికి ప్రతి తల్లీ తండ్రీ విధిగా ఆ హాస్టల్ ను సందర్శించి వారి పిల్లల బాగోగులు తెలుసుకోవాల్సిన బాధ్యత ఉందని, ఆ పనిని మన ప్రభుత్వము రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కామన్ డైట్ ప్లాన్ లో భాగంగా మీనవోలులో ఉన్న ఈ హాస్టల్లో కూడా దానిని పాటించడం జరుగుతుందని చెప్పారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసారు.

## ప్రజల నుండి వినుతులను విజ్ఞప్తులను వింటున్న మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శనివారం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు హనుమకొండ రాంనగర్ లోని తమ నివాసంలో ప్రజల నుంచి వినతులను విజ్ఞప్తులను స్వీకరిస్తూ ప్రజల సమస్యలను సావధానంగా వింటూ అప్పటికప్పుడే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా కొండ మురళీధర్ రావు మాట్లాడుతూ ఏ సమస్య ఉన్న ప్రజలు పైరవీలు చేయకుండా నిరభ్యంతరంగా తనను సంప్రదించవచ్చని వరంగల్ క్యాంప్ కార్యాలయంలో, హనుమకొండ రాంనగర్ లో తను అందుబాటులో లేకున్నా తన సిబ్బంది ఎల్లవేళలా ఉంటారని ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు తెలియజేశారు.

## 108 అంబులెన్స్ను ప్రారంభించిన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్





కారేపల్లి నీలగిరివార్త ప్రతినిధి సుమంత్

కారేపల్లి మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 108 అంబులెన్స్ వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించిన శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యవసర పరిస్థితుల్లో ఆంబులెన్స్ అవసరమని గతంలో దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ 108 అంబులెన్లను రోడ్లపై ప్రమాదాలు జరిగిన గ్రామాలలో పట్టణాలలో అత్యవసర స్థితిలో నా ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండాలని మంచి సంకల్పంతో అంబులెన్లను ప్రారంభించారు ముఖ్యంగా కారేపల్లి మండలంలో అత్యవసర పరిస్థితుల్లో ఎక్కడ ప్రజల ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గ్రహించి స్థానిక శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కృషితో వైరా నియోజకవర్గానికి రెండు అంబులెన్స్ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది ఈ సందర్భంగా అక్కడున్న ప్రజలు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు ఈ కార్యక్రమంలో వివిధ హెూదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ నమూనా ఇళ్ల ముగ్గు పోసే కార్యక్రమంలో పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజ్



వర్ధన్నపేట నీలగిరి వార్త.

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 66వ డివిజన్ హసన్పర్తి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇంటి స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని నిరుపేదల కోసం ఇందిరమ్మ నమూనా ఇల్లు కొరకు ముగ్గు పోసే కార్యక్రమంలో పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సత్య శారదా అనంతరం హసన్పర్తి మండల పరిధిలోని కళ్యాణ లక్ష్మి, షాదిముభారక్ మంది లబ్బిదారులకు సుమారు 15 లక్షల 1740 రూపాయల విలువ గల చెక్కులను హనుమకొండ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సత్య శారదా దేవి తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు.ప్రజా ప్రభుత్వం గత ఎన్నికలలో భాగంగా నిరుపేదల పక్క ఇల్లు ఇంటి స్థలం ఉన్న వారికి ఇల్లు కట్టిస్తామన్న ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేసి అభ్యర్థులను ఎంపిక చేసి దశలవారీగా మొదట ఇంటి స్థలం ఉన్న వాళ్ళందరికీ కట్టిస్తూ 5 లక్షల రూపాయలు ఇస్తుందన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రైతుల కోసం ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసిన గొప్ప ప్రభుత్వం మన తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్నారు. మహిళల అభివృద్ధి కోసం 500 కే గ్యాస్ సిలిండర్ మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి వారిని కోటీశ్వరులుగా చూడాలని ముఖ్యమంత్రి గొప్ప ఆశయంతో ముందుకు వెళ్తున్నారని అన్నారు. ఎవరు అధైర్య పడొద్దు ప్రతిపక్షాల మాటలు నమ్మి అపోహలకు మరియు ఎవరికి ఒక రూపాయి కూడ ఇవ్వదని ఎవరైనా డబ్బుల అడిగిన నా డయల్ యువర్ ఎమ్మెల్యే నెంబర్ 8096107107 కి ఫిర్యాదు చేయవచ్చున్నారు. దశలవారీగా నిరుపేదలందరికీ ఇల్లు ఇచ్చే విధంగా నేను కృషి చేస్తానని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు ఎమ్మార్వో, ఎంపీడీవో అధికారులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయా లోక్ అదాల కార్యక్రమం విజయవంతం




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

దేశవ్యాప్తంగా నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని, వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ- వరంగల్ చైర్మన్స్ బి.వి.నిర్మలా గీతాంబ, బి.అపర్ణాదేవి శనివారం న్యాయ సేవా సదనము భవనములో "జాతీయ లోక్ అదాలత్" ను ప్రారంభించారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో వరంగల్, హన్మకొండ జిల్లాల న్యాయమూర్తులు జి.ప్రేమలత, మనీషా శ్రావణ్ ఉన్నమ్, వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ - కార్యదర్శి యం.సాయి కుమార్, హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ - కార్యదర్శి క్షమాదేశ్ పాండే ఇతర న్యాయమూర్తులు, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి, డి.సి.పి.ఈస్ట్ జోన్ పి.రవీందర్ రావు, వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తీగల జీవన్ గౌడ్, వరంగల్ చీఫ్ లీగల్ ఏయిడ్ కౌన్సిల్ ఆర్.సురేష్, హనుమకొండ జిల్లా ఛీఫ్ లీగల్ ఏయిడ్ కౌన్సిల్ శ్రీకాంత్ ఇతర న్యాయవాదులు, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్లు, వివిధ బ్యాంకు, ఇన్సూరెన్స్ అధికారులు, న్యాయవాదులు మరియు కక్షిదారులు పాల్గొన్నార. జాతీయ లోక్ అదాలత్ నందు కక్షిదారులు హాజరు అయ్యి, తమ తమ కేసులను పరిష్కరించుకునేలా సిద్ధం కావాలని కోరారు. జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగు కక్షిదారులు తమ తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టులలో తెలియపరిచి, రాజీ కుదుర్చుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.వి.నిర్మలా గీతాంబ మాట్లాడుతూ "రాజీపడదగు కక్షిదారులు తమ న్యాయవాదులతో కోర్టులకు హాజరయి కేసును పరిష్కరించుకోవాలని తెలియజేశారు. కోర్టు చుట్టూ పలుమార్లు తిరగవలసిన పని లేకుండా సుహృద్భావ వాతావరణంలో అప్పీలు లేని, న్యాయబద్ధమైన అంతిమ తీర్పు పొందాలంటే లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలని సూచించారు. హనుమకొండ జిల్లా ఇంఛార్జి ప్రధాన న్యాయమూర్తి బి.అపర్ణా దేవి మాట్లాడుతూ "స్నేహపూరిత వాతావరణం లో ఇరుపక్షాలకు ఆమోదయోగ్యమైన తీర్పు ద్వారా పరిష్కారం పొంది రాజీ పడాలని కక్షిదారులకు సూచించారు.వరంగల్ జిల్లా అదనపు జిల్లా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ "జాతీయ లోక్ అదాలత్ లో కక్షిదారులు తమ కేసులను రాజీ కుదుర్చుకోవడం వల్ల కక్షిదారులకే శుభదాయకమని తెలిపారు. కలెక్టర్ సత్యశారద మాట్లాడుతూ "రాజీ పడదగు కేసులలోని కక్షిదారులు కోర్టు చుట్టూ తిరగకుండా జాతీయ లోక్ అదాలత్ లో తమ కేసులను ఉపసంహరించుకోవాలని తెలిపారు.ఈ జాతీయ లోక్ అదాలత్ లో 2017 లో విడిపోయి, విడివిడిగా ఉంటున్న వైవాహిక జంటను వరంగల్ మీడియేషన్ సెంటర్ ద్వారా నాలుగు దఫాలుగా కౌన్సిలింగ్ ఏర్పాటు చేసి, తిరిగి వారి వైవాహిక జీవితం కలిసి కొనసాగేలా నచ్చజెప్పి ఒక్కటిగా చేయడం జరిగింది. ఈ సందర్భంగా వధూవరులు సంతోషంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ముందు దండలు మార్చుకొని స్వీట్లు తినిపించుకోవడం జరిగింది.ఈ జాతీయ లోక్ అదాలత్ లో వరంగల్ జిల్లా వ్యాప్తంగా - 08 బెంచీలను ఏర్పాటు చేసి, మొత్తం 4160 పెండింగ్ కేసులను ఇందులో సివిల్ కేసులు- 34, యమ్.వి.ఓ.పి. కేసులు- 29, (రూ.1,08,95,000/-) క్రిమినల్ కేసులు-2636 బ్యాంక్ పి.ఎల్.సి. కేసులు- 22, (రూ.18,56,000/- ), ఎలక్ట్రిసిటీ పి.ఎల్.సి. కేసులు- 542, బి.యస్.యన్.యల్. కేసులు- 10 పరిష్కరించడం జరిగింది. హన్మకొండ జిల్లా వ్యాప్తంగా-08 బెంచీలను ఏర్పాటు చేసి, మొత్తం 6303, పెండింగ్ కేసులను ఇందులో సివిల్ కేసులు- 09, యమ్.వి.ఓ.పి. కేసులు- 41, (రూ.2,65,40,000 /-), క్రిమినల్ కేసులు-435, మరియు బ్యాంక్ పి.ఎల్.సి. కేసులు- 20, (రూ.27,51,000/- ) పరిష్కరించడం జరిగింది.

ఈ జాతీయ లోక్ అదాలత్ లో వివిధ కేసులను పరిష్కరించుటకు జిల్లా వ్యాప్తంగా వరంగల్ జిల్లాలో-08, నర్సంపేట- 01 బెంచీలను, హన్మకొండ జిల్లాలో- 07 , పర్కాలలో- 01 బెంచీలను ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు.ఈ జాతీయ లోక్ అదాలత్ లో వరంగల్ జిల్లాలో - 08, హన్మకొండ జిల్లాలో-08 బెంచీలను ఏర్పాటు చేసామని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు ఏ.పి.జి.వి.బి. బ్యాంక్ ఆధ్వర్యంలో 700 మంది కక్షిదారులకు పులిహోర ప్యాకెట్లను అందించడం జరిగింది.ఈ జాతీయ లోక్ అదాలత్ విజయవంతంగా ముగించడంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికీ న్యాయసేవాధికార సంస్థ ద్వారా వరంగల్, హన్మకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు ఇరువురు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకే కామన్ డైట్ కార్యక్రమం అమలు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

## విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేసిన కలెక్టర్






వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకే కామన్ డైట్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు.శనివారం వరంగల్ నగరంలోని ఉర్సు ప్రాంతంలో గల మహాత్మా జ్యోతిభా పూలే బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన కామన్ డైట్ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.పాఠశాలలో ఉపాధ్యాయులతో కలియతిరిగి అన్ని తరగతులను పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.నూతన కామన్ డైట్ మెనూ, హ్యాండ్ బుక్ ను కలెక్టర్ ఆవిష్కరించిన అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం నేటి నుండి కామన్ డైట్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని తెలిపారు.విద్యార్థులు ఇష్టపడి చదివి భారత పౌరులుగా ఎదగాలని తల్లితండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.డైట్ చార్జీలను 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు 950 నుంచి 1330 రూపాయలకు, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 1100 నుంచి 1540 రూపాయలకు, ఇంటర్ నుంచి పీజీ విద్యార్థులకు 1500 నుంచి 2100 రూపాయలకు ప్రజా ప్రభుత్వం పెంచిందని, అదేవిధంగా కాస్మెటిక్ చార్జీలను బాలికలకు 7వ తరగతి వరకు 55 నుంచి 175 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలికలకు 75 నుంచి 275 రూపాయలకు, బాలురు 7వ తరగతి వరకు 62 నుంచి 150 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలురకు 62 నుంచి 200 రూపాయలకు పెంచినట్లు కలెక్టర్ తెలిపారు.

గురుకులాలకు గ్రీన్ ఛానల్ ద్వారా వెంటనే బిల్లులు చెల్లించేలా చర్యలు చేపట్టడం జరిగిందని, నాణ్యత కూడిన వస్తువులు సరకులు మాత్రమే పంపిణీ జరగాలని, నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ తెలిపారు. పాఠశాలతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఖచ్చితంగా మెనూ ప్రకారం భోజనాన్ని అందిస్తూ రిజిస్టర్ నమోదు చేస్తూ పాటించాలని సూచించారు. రోజువారి భోజనం బాగుందా లేదా అని విద్యార్థుల కమిటీ ద్వారా ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు.అంతకుముందు విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి పుష్పలత, తాసిల్దార్ నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ అంజిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నిర్వహించిన కామన్ డైట్ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.పాఠశాలలో ఉపాధ్యాయులతో కలియతిరిగి అన్ని తరగతులను పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. నూతన కామన్ డైట్ మెనూ, హ్యాండ్ బుక్ ను కలెక్టర్ ఆవిష్కరించిన అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం నేటి నుండి కామన్ డైట్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని తెలిపారు.విద్యార్థులు ఇష్టపడి చదివి భారత పౌరులుగా ఎదగాలని తల్లితండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. డైట్ చార్జీలను 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు 950 నుంచి 1330 రూపాయలకు, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 1100 నుంచి 1540 రూపాయలకు, ఇంటర్ నుంచి పీజీ విద్యార్థులకు 1500 నుంచి 2100 రూపాయలకు ప్రజా ప్రభుత్వం పెంచిందని, అదే విధంగా కాస్మెటిక్ చార్జీలను బాలికలకు 7వ తరగతి వరకు 55 నుంచి 175 రూపాయల వరకు, 11 సంవత్స రాల వయస్సు పై గల బాలికలకు 75 నుంచి 275 రూపాయలకు, బాలురు 7వ తరగతి వరకు 62 నుంచి 150 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలురకు 62 నుంచి 200 రూపాయలకు పెంచినట్లు కలెక్టర్ తెలిపారు.గురుకులాలకు గ్రీన్ ఛానల్ ద్వారా వెంటనే బిల్లులు చెల్లించేలా చర్యలు చేపట్టడం జరిగిందని, నాణ్యత కూడిన వస్తువులు సరకులు మాత్రమే పంపిణీ జరగాలని, నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ తెలిపారు. పాఠశాలతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఖచ్చితంగా మెనూ ప్రకారం భోజనాన్ని అందిస్తూ రిజిస్టర్ నమోదు చేస్తూ పాటించాలని సూచించారు.రోజువారి భోజనం బాగుందా లేదా అని విద్యార్థుల కమిటీ ద్వారా ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు.

అంతకుముందు విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి పుష్పలత, తాసిల్దార్ నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ అంజిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో డైట్ మెనూ ప్రారంభించిన మండల విద్యాశాఖ స్పెషల్ ఆఫీసర్






కారేపల్లి నీలగిరివార్త ప్రతినిధి సుమంత్

కారేపల్లి మండలం రేలకాయల పల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమం పాఠశాలలో శనివారం నాడు ప్రభుత్వం ఆదేశానుసారంగా నూతన డైట్ మెనూ ఆవిష్కరణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సింగరేణి మండల విద్యాశాఖ అధికారి జయరాజు చేతుల మీదుగా నూతన డైట్ మెనూ ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల యొక్క ఆరోగ్యం భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని నూతన మెనూని అన్ని రకాలైన పాఠశాలకు సమాన ఒకే విధంగా ఉండేటట్టు దేశంలో లేని విధంగా కామన్ డైట్ మెనూ రూపొందించడం జరిగింది కాబట్టి విద్యార్థులు ఈ డైట్ ప్రకారం పోషకాహార లోపం లేకుండా ఆరోగ్యవంతంగా ఉండటంతో పాటు విద్యపై ప్రత్యేక శ్రద్ధను పెట్టగలుగుతారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ శ్రీనివాసరావు డిప్యూటీ వార్డెన్ బి వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు డి భిక్ష బి వెంకటేష్ జి సక్రామ్ ఎం. రాంబాబు సిహెచ్ వెంకటేశ్వర్లు డి వీరన్న జి వీరన్న ఎం శివ డి తార గేటు రేలకాయల పల్లి మాజీ సర్పంచ్ బానోత్ సక్రం నాయక్ మాజీ ఎం పి టి సి శంకర్ తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో వైఫల్యం చెందింది

## బూటకపు వాగ్దానాలు చేశారు.

## శాసన మండలి బిఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష నేత మధుసూదనాచారి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శనివారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో శాసనమండలిలో బీఆర్ఎస్ పార్టీ సభాపక్ష నేత, ప్రతిపక్ష నాయకుడు ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి , మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి , నన్నపునేని నరేందర్‌తో కలిసి మాట్లాడారు. శాసనమండలి బీఆర్ఎస్ పార్టీ సభాపక్ష నేత మధుసూదనా చారి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పై శ్వేతపత్రం విడుదల చేసింది. దానిలో రాష్ట్ర అప్పు 6 లక్షల 70 వేల కోట్ల రూపాయలు అని పేర్కొంది. కానీ కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ ప్రభుత్వం 7 లక్షల కోట్లు అప్పులు చేసిందని తప్పుడు ప్రచారం చేసింది.6 గ్యారెంటీలు, 420 హామీలు నెరవేర్చలేకే కాంగ్రెస్ నాయకులు అప్పు అప్పు అని తప్పుడు ప్రచారం చేస్తున్నారు.హామీలు అమలు చేయలేకే అప్పుల ప్రస్తావన తెస్తున్నారు తప్ప వారిలో హామీల అమలుకై చిత్తశుద్ధి లేదు.10 ఏండ్ల క్రితం బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడే నాటికి ఆర్బీఐ హాండ్ బుక్ ఆఫ్ ఇండియా ప్రకారం 72 వేల 658 కోట్ల అప్పును నాటి ప్రభుత్వం స్వీకరించింది.అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే 15,118 కోట్లు అప్పు చేసింది. నేడు అది 80 వేల కోట్లు దాటిందని విమర్శించారు.

స్థూలంగా తెలంగాణ రాష్ట్ర మొత్తం 4,28,540 కోట్ల అప్పులో 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో చేసిన అప్పు 3,28,499 కోట్లు మాత్రమే.ఇన్నాళ్లు అప్పులు అప్పులు అని కాంగ్రెస్ చేసిన ప్రచారం తప్పుడుదని నిరూపితమైంది ఇకనైనా కాంగ్రెస్ నాయకులు అప్పులు అప్పులు అనడం బంద్ చేయాలి.ఈ ఏడాది పాలనలో కూల్చివేతలు, ప్రేలాపనలు, ప్రగల్భాలు తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదు.రాష్ట్రంలోని ఏ ఒక్క వర్గానికి కాంగ్రెస్ న్యాయం చేయలేదు.రాష్ట్రంలో 2 లక్షల రుణ మాఫీ పూర్తి కాలేదు.రైతుబంధు బందైంది హీర్యా నాయక్ అనే రైతు చేతులకు బేడీలు వేశారు.ప్రశ్నిస్తే జైల్లో వేస్తాము అనే ధోరణిలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఉన్నారు.

సీఎంకు అహంకారం, అనుభవ రాహిత్యం ఉన్నాయి కానీ తెలంగాణ ధ్యేయంగా ఏర్పడిన బీఆర్ఎస్ హయాంలో, కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరిగింది.సంక్షేమ ఫలాలు అందరికి అందాయి అభివృద్ధిలో అన్ని రంగాల్లో తెలంగాణ నెంబర్ 1గా నిలిచింది.ఈ ఏడాది కాంగ్రెస్ పాలనలో హైడ్రా పేరిట కూల్చివేతలు, కేసులు చేస్తూ దుర్మార్గపు పాలన చేస్తున్నారు. తాండూరు లోని గురుకుల విద్యార్థిని ఫుడ్ ఫాయిజన్ అయితే హాస్పిటల్ కి తీసుకురాకుండా దాచే ప్రయత్నం చేసింది, హాస్టల్‌లోనే చికిత్స చేశారు. అయితే ఆరోగ్యం పరిస్థితి విషమించే సరికి అమ్మాయిని హాస్పిటల్ కి తీసుకొచ్చారు... దీంతో ఈరోజు నేను, హరీశ్ రావు నిమ్స్ హాస్పిటల్కి వెళ్లాం ఆ అమ్మాయిని పరిశీలించాం. ఈ ఘటన అమానుషం, అమానవీయం.

బీఆర్ఎస్ ప్రభుత్వంపై పార్టీ ఫిరాయింపులు విమర్శలు చేస్తున్న భట్టి విక్రమార్క ఒక్కసారి వారి ముఖ్యమంత్రి ఎన్ని పార్టీలు మారాడో. భట్టి ఎవరికి వంత పాడుతున్నారో ఆలోచించుకోవాలి.సీఎంది ప్రశ్నిస్తే కేసులు పెట్టి, జైళ్లలోకి పంపించాలనే సంకుచితత్వం.తెలంగాణ ప్రజల ప్రయోజనాలే లక్ష్యం పనిచేసే పార్టీ బీఆర్ఎస్ నాయకుడు మా కేసీఆర్ ప్రజలకు అన్యాయం జరిగితే ప్రశ్నిస్తాం ఎదురిస్తాం.కాంగ్రెస్ ప్రభుత్వం వాస్తవాలను కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారు , ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారు.గ్యారెంటీలు, హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే వరకు పోరాడుతాం.రేవంత్ రెడ్డి హోదాకు తగ్గ విధంగా వ్యవహరించడం లేదు, ప్రతిపక్ష నేతగా వ్యవహరించినట్లుగా నేడు ముఖ్యమంత్రిగానూ అలాగే వ్యవహరిస్తున్నాడు... బాషా, వ్యవహారం మార్చుకోవాలి రేవంత్ రెడ్డి ప్రేలాపనలు పేలుతున్నారు. అయితే ప్రజలకు కావాల్సింది పథకాలు, ఫలాలు, ఫలితాలు కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలనలో ప్రజలు మోసపోయామని గమనించారు, ఇప్పటికైనా పద్ధతి మార్చుకుని ప్రజలకు మంచి చేయండి లేదంటే ప్రజలే సరైన సమయంలో గుణపాఠం చెబుతారు.




# పటిష్టమైన విద్యా వ్యవస్థతోనే మెరుగైన సమాజ నిర్మాణం

## రాష్ట్ర ప్రత్యేక అధికారి రవికిరణ్.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

పటిష్టమైన విద్యా వ్యవస్థ తోనే మెరుగైన సమాజ నిర్మాణం సాధ్యమని, ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళుతున్నదని రాష్ట్ర ప్రత్యేక అధికారి రవికిరణ్ ఐఎఫ్ఎస్ అన్నారు.శనివారం ఆయన వరంగల్ నగరంలోని రంగశాయిపేట తెలంగాణ మైనారిటీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో డైట్ చార్జీల పెంపు, కామన్ మెనూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతేకాక రాష్ట్ర ప్రభుత్వం పెంచిన 40 శాతం డైట్ చార్జీల చార్ట్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.విద్యార్థులను ఉద్దేశించి రవికిరణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీలను అన్ని పాఠశాలల్లో అమలు చేయాలని , నూతన మెనూను ప్రతి పాఠశాలలో పాటించాలని అన్నారు. గతంలో ఇంత పెద్ద మొత్తంలో డైట్ చార్జీలను ఎప్పుడు పెంచలేదని, రాష్ట్ర ప్రభుత్వం డైట్ చార్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి 40% డైట్ చార్జీలు పెంచడం జరిగిందని చెప్పారు. ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీలను తు.చా తప్పకుండా అన్ని పాఠశాలల్లో అమలు చేయాలని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం మెనూ నూటికి నూరు శాతం పాటించాలని, ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తక్షణమే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ప్రతి పాఠశాల వద్ద డైట్ చార్జిల వివరాలు , అలాగే ప్రతిరోజు విద్యార్థులకు అందించే భోజనం మెనూ వివరాలను అందరికీ కనిపించే విధంగా తప్పనిసరిగా ప్రదర్శించాలని చెప్పారు.పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు పిల్లల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ముఖ్యంగా ప్రతి విద్యార్థి ఆరోగ్య ప్రొఫైల్స్ పై కూడా దృష్టి పెట్టాలని , ఎవరికైనా ప్రత్యేక ఆరోగ్య సమస్యలు ఉన్నట్లయితే వైద్యుల దృష్టికి , ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని చెప్పారు.

పాఠశాలలో ఫుడ్ సేఫ్టీ కమిటీ నిరంతరం భోజనాన్ని తనిఖీ చేయాలని, ఏ ఒక్కరు కలుషిత ఆహారం కారణంగా ఇబ్బంది పడకుండా చూసుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సీతారాం, పాఠశాల ప్రిన్సిపల్ నిలిమా, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# రేపు జరిగే ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమం రద్దు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

డిసెంబర్ 16వ తేదీన (సోమవారం) వరంగల్ కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పరిపాలన పరమైన కారణాల వల్ల రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా నేడొక ప్రకటనలో తెలిపారు.ఈ విషయాన్ని గమనించి జిల్లా నలుమూలల నుండి ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని, కలెక్టర్ ఆ ప్రకటన లో తెలిపారు.

# అయ్యప్ప స్వామి మహా పడిపూజ

## గురు స్వాములకు అయ్యప్ప దీక్ష మాలదారులకు భక్తులకు ఆహ్వానం

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్ 14

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని శ్రీ హరి హర దేవస్థానం సదానంద గురుస్వామి ఆశీస్సులతో పెరుమాండ్ల శశికాంత్, కన్నె స్వామి,మందమర్రి,3వ జూన్,ఆదర్శ హై స్కూల్ సమీపంలో శశికాంత్ స్వగృహం యందు సోమవారం శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు కన్నె స్వామి శశికాంత్ తెలిపారు. అయ్యప్ప మాలదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.